విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 10, డిసెంబరు 2024 | 8 పేజీలు

స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలి

- జీవో నెంబర్ 77 రద్దు చేయాలి - ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి కె.శివారెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి: ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి మేరకు రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని, జీవో నెంబర్ 77 రద్దు చేయాలని సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్కి ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి కే శివారెడ్డి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ 2100 కోట్లు వసతి దీవెన 1400 కోట్లు పెండింగ్లో ఉన్నాయి తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు సంబంధించి నాలుగు కోటల రూపంలో డబ్బులు జమ అయ్యేటివి గత సంవత్సరం విద్యార్థులకు కేవలం ఒక కోట మాత్రమే విడుదల అయ్యి మిగతా మూడు కోటాలు విడుదల కాలేదని తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 9.5 లక్షల మంది విద్యార్థులు డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ విద్యను అభ్యసిస్తున్నారు దానిలో ఒక కోట ఫీజులు 708 కోట్లు విడుదల చేశారు మూడు క్వాటర్లకు సంబంధించి దాదాపు 2100 కోట్లు విడుదల చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన డబ్బులు విడుదల కాక విద్యార్థులకు కోర్సులు అయిపోయినప్పటికీ సర్టిఫికెట్లు ఇవ్వకుండా కళాశాల యాజమాన్యులు మీరు ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులకు తెలియజేస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక సర్టిఫికెట్లు తీసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు కూడా రేపు నెల నుంచి డిగ్రీ ఇంజనీరింగ్ పరీక్షలు మొదలవుతున్నాయి వాటికి గతంలో పెండింగ్లో ఉన్న డబ్బులు చెల్లిస్తేనే మీకు పరీక్షలకు అనుమతి ఇస్తామని కళాశాల యజమానులు తెలియజేస్తున్నారు. గతంలో వైయస్సార్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో విద్యార్థులకు పెద్దపీట వేస్తాను విద్యార్థుల చదువు భవిష్యత్తు అంతా నాదే అని చెప్పిన జగన్ దాదాపు 5 సంవత్సరాలలో 3500 కోట్లు విద్యార్థుల సొమ్ము ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. ప్రస్తుత అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వమైనా గత ప్రభుత్వం మాదిరి

2లో

పేదల ఇళ్ల స్థలాల సమస్యలు పరిష్కరించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్

8లో

మున్సిపల్, పంచాయతీ

కార్మికులకు న్యాయం చేయండి

తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి కే రాధాకృష్ణలు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇది సరైన కాదని కార్మికుల ఐక్యపరిచి సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధం కావాల్సిన పరిస్థితులు దాపురిస్తున్నాయని వారు అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో కార్మికుల బ్రతుకులు బాగుపడతాయని జీతాలు పెరుగుతాయని మన బతుకులు బాగుపడతాయని కోటి ఆశలతో జీవనం సాగిస్తున్న కార్మికుల ఆశలపై కూటమి ప్రభుత్వం నీరు చల్లుతోందని. కార్మికుల జీతాలు పెరగటం లేదని. వారి సమస్యలు తీరటం లేదని. 3వేల రూపాయలతో మధ్యాహ్న భోజన కార్మికులు పనిచేస్తున్నారని. 6 వేలు రూపాయల జీతంతో స్కూల్లో పనిచేసే ఆయాలు గ్రామపంచాయతీలో పనిచేస్తున్న స్వచ్ఛ భారత్

2లో

ఏనుగుల నుండి పంటలను కాపాడండి

ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.రామానాయుడు డిమాండ్

విశాలాంధ్ర-తిరుపతి: పది రోజులుగా తిరుపతి జిల్లాలో ఏనుగుల గుంపు రైతు పొలాలపై పడి పంటలను ధ్వంసం చేయడంపై జాయింట్ కలెక్టర్, హార్టికల్చర్ అధికారులకు వినతి రైతు నష్టపోయిన పంటలకు ప్రభుత్వం నష్టపరహారం చెల్లించాలి పది రోజులుగా తిరుపతి జిల్లాలో ఏనుగుల గుంపు రైతు పొలాలపై పడి పంటలను ధ్వంసం చేయడంపై జాయింట్ కలెక్టర్, హార్టికల్చర్ అధికారులకు ఆధ్వర్యంలో వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామానాయుడు మాట్లాడుతూ గత పది రోజులుగా ఏనుగులు దాదాపు 17 ఏనుగులు గుంపుగా రైతు పొలాలపై పడి రైతులు వేసుకున్న పంటలను ధ్వంసం చేస్తున్నాయి. వరి పైరు, టమేటా, అరటి, జామ, మామిడి, కొబ్బరి, బొప్పాయి పంటలను సైతం ఏనుగులకు ఎదురుగా కళ్ళకు కనిపించినటువంటి ప్రతి పంటను ధ్వంసం చేశాయి. చిన్నగొట్టుగళ్ళు, ఎర్రవారిపాలెం, చంద్రగిరి మండలం, పలమనేరు, వీకోట, గంగవరం, వివిధ

2లో

‘మన్నవరం’ కథ కంచికి..!

- 600 ఎకరాలు వెనక్కు తీసుకోవాలని ప్రభుత్వ నిర్ణయం
- ఇతర పరిశ్రమల కోసమే అంటున్న ఏపీఐఐసీ

విశాలాంధ్ర-తొట్టంబేడు

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం మన్నవరం వద్ద గల ఎన్బీపీపీల్ పరిశ్రమ కథ కంచికి చేరినట్లే..! ఈ పరిశ్రమ ఏర్పాటుకు కేటాయించిన 750 ఎకరాల భూమిలో 600 ఎకరాలను వెనక్కు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. నిరుపయోగంగా ఉన్న భూమిలో ఇతర పరిశ్రమలు ఏర్పాటు చేయడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఏపీఐఐసీ అధికారులు చెబుతున్నారు. ఇదే జరిగితే ‘మన్నవరం’ ఉనికే ఉండదు. ఇది ఎవరు కాదనలేని అక్షర సత్యం. ఎంతో ఉన్నతాశయంతో ఏర్పాటు చేసిన ఈ పరిశ్రమను అభివృద్ధి చేయాల్సింది పోయి... మూతపడే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచిస్తుండటం అవమానకరం.శ్రీకాళహస్తి మండలం మన్నవరం గ్రామ సమీపంలో నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్ టీపీసీ), భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ (బీహెచ్ఈఎల్) సంయుక్తంగా ఎన్ బీపీపీల్ పేరుతో విద్యుత్ ఉపకరణాల తయారీ ప్రాజెక్టు ఏర్పాటు చేశారు. ఈ పరిశ్రమ ఏర్పాటుకు 750 ఎకరాలు కేటాయించారు. అప్పటి ప్రభుత్వం ఎకరాకు రూ.1 వంతున నామమాత్రపు ధర నిర్ణయించి... ఈ భూమిని దిగ్గజ సంస్థలకు అప్పగించింది. ఈ పరిశ్రమకు 2010 సెప్టెంబరు 1న అప్పటి భారత ప్రధాని మన్మోహన్ సింగ్ భూమి పూజ చేశారు. 2014 నాటికి ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామని ఆయన ఈ సందర్భంగా ప్రకటించారు. అప్పట్లో ఈ ప్రాజెక్టు నిర్మాణ అంచనా విలువ రూ.6 వేల కోట్లు. ఈ పరిశ్రమ పూర్తయితే ప్రత్యక్షంగా 5,500 మందికి... పరోక్షంగా 25 వేల మందికి ఉపాధి లభిస్తుందని మన్మోహన్ సింగ్ స్వయంగా చెప్పారు. ఆయన చెప్పడమే కాదు... ఈ పరిశ్రమ ఏర్పాటు లక్ష్యం కూడా అదే. ఎన్బీపీపీల్ పరిశ్రమను రెండు విడతల్లో పూర్తి చేయాలని ఎన్టీపీసీ, బీహెచ్ఈఎల్ అప్పట్లో ప్రాథమిక అవగాహనకు వచ్చాయి. ఇందులో భాగంగా మొదటి విడతలో రూ.1,200 కోట్లుతో ఈపీసీ విధానంలో విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం, బొగ్గు-బూడిద నిర్వహణ పరికరాల తయారీ వసతులు ఏర్పాటు చేసుకోవడం. రెండవ

2లో

స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలి

(మొదటి పేజీ తరువాయి) విద్యార్థుల దృష్టి ఆలోచించకుండా విద్యార్థుల ఇబ్బందులు వారి సమస్యను గుర్తించి తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వస్తుది దీవెన డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసి విద్యార్థుల కష్టాలు తీర్చాలని పేర్కొన్నారు. అదేవిధంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ కళాశాల యాజమాన్యాలు కూడా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్మెంట్ కి వసతి దీవెనకి అర్హులైన ప్రతి ఒక్క విద్యార్థినికి పరీక్షలు రాసేందుకు అనుమతించాలి అదేవిధంగా వారి సర్టిఫికెట్లు కూడా విద్యార్థులకు అందజేయాలని తెలిపారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉదయ్ కుమార్, ప్రవీణ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి చంద్రనాయక్ నగర నాయకులు సుబ్బు, ప్రశాంత్, హరి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు న్యాయం చేయండి

(మొదటి పేజీ తరువాయి) కార్మికులు పనిచేస్తున్నారని.. 8 వేల రూపాయల నుండి 12వేలు రూపాయలకు గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులు వారి జీతాలలో పిఎఫ్ డబ్బులు పట్టుకుంటున్న ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్లో జమ చేయడం లేదని సుప్రీం కోర్ట్ చెప్పిన విధంగా ఒక కుటుంబం జీవనం సాగించాలి అంటే కనీస వేతనం 26,000 ఉండాలని చెప్పిన కూటమి ప్రభుత్వం దానిని అమలుపరచడం లేదు అని వారు అన్నారు. శ్రీకాళహస్తి మున్సిపాలిటీలో 2020వ సంవత్సరం నుండి కరోనాకాలం నుండి పనిచేస్తున్న 24 మంది కార్మికులను నిర్దాక్షణంగా 20204 నవంబర్ నుండి విధుల నుంచి ఆపివేయడం చాలా దుర్మార్గమని వారు అన్నారు వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని పెండింగ్లో ఉంచిన ఆరు నెలల జీతాన్ని కూడా వారికి వెంటనే తిరిగి చెల్లించాలి అని వారు అన్నారు.అలాగే రేణిగుంట.. దామలచెరువు గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ భర్తలకు వేతనాలు పెంచాలని వారి వద్ద నుండి పట్టుకుంటున్న పీఎఫ్ డబ్బులు వెంటనే వారి ఖాతాలో జమ చేయాలని వారికి ఇవ్వాల్సిన సేఫ్టీ పరికరాలు అందరికీ ఇవ్వాలి అని కార్మికుల సంఖ్యను పెంచాలి అని వారు అన్నారు తరువాత జిల్లా కలెక్టర్కి వినతి పత్రం సమర్పించి సమస్యలపై చర్చించడం జరిగింది. జిల్లా కలెక్టర్ స్కానుకూలంగా స్పందించి డిపిఓ సుశీలమ్మని పిలిచి ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన ఆదేశించడం జరిగింది.. డిపిఓ సుశీలమ్మ మాట్లాడుతూ వారంలో నేను నేరుగా వచ్చి పరిశీలన చేస్తానని అక్కడే సమావేశం ఏర్పాటు చేస్తానని మీ సమస్యలను పరిష్కరించడానికి చర్యలను తీసుకుంటానని హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఆఫీస్ బేరర్స్ వైఎస్ మనీ, ఎన్డి రవి, సిహెచ్ శివకుమార్, జాన్, ఏఐటీయూసీ నాయకులు మోహన్ రెడ్డి కార్తీక్. గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు బాలకృష్ణ, చంద్రకళ సుబ్బరాయుడు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జాన్ భాస్కర్, హరినాద్ తదితరులు పాల్గొన్నారు.

సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర-సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మావుడూరు వెంకటాచలపతి ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని మహాత్మగాంధీ మండపం వద్ద సోనియాగాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం ఆమె చిత్రపటానికి పాలు పోస్తు కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటూ నినాదాలతో వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వెంకటాచలపతి మాట్లాడుతూ ముందుగా ఆమెకు 78వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఏ పదవులకి ఆశించని నిస్వార్ధ నాయకురాలు సోనియా గాంధీ అని కొనియాడారు. 2029కి రాహుల్ గాంధీ మన ప్రధానమంత్రిని అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజారెడ్డి, స్థానిక నాయకులు మహిళల తదితరులు పాల్గొన్నారు.

ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

ఏఐటీయూసీ చిత్తూరు జిల్లా గౌరవాధ్యక్షులు: యస్.నాగరాజు డిమాండ్

విశాలాంధ్ర-చిత్తూరు: మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు సోమవారం చిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయం ముందు ఏఐటియుసి నాయకత్వంలో ధర్నా కార్యక్రమం దొరస్వామి, విజయ్ కుమార్, జయశంకర్, సురేష్ నాయకత్వంలో జరిగింది ధర్నాలో ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.నాగరాజు మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ్యం విభాగం ఇంజనీరింగ్ విభాగంలోని కార్మికుల సమస్యలపై గతంలో ప్రభుత్వానికి కార్మిక సంఘాలు చేసుకున్న ఒప్పందం ప్రకారం మినిట్స్ను అమలు చేయాలని, గతంలో మూడు దపాలుగా చిత్తూరు కమిషనర్, హెల్త్ ఆఫీసర్ లకు రాతపూర్వంగా ఇచ్చిన సమస్యలను పరిష్కరించాలని, పర్మినెంట్ కార్మికులకు సరెండర్ లీవ్ ఎన్క్యాష్మెంట్ ఇవ్వాలని, ఏపీజిఎల్సి ఖాతాను ప్రారంభించాలని, అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా నెలకు 31 వేల రూపాయలు వేతనం నిర్ణయించాలని, మరణించిన కార్మికుల కుటుంబాలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, పనిముట్లు అందజేయాలని, కొంతమంది సచివాలయ సెక్రటరీల వేధింపులను అరికట్టాలని, అనుభవం ఉన్న అర్హత గల కార్మికులకు శానిటేషన్ మేస్త్రి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ పదోన్నతిని కల్పించాలని డిమాండ్ చేశారు. చిత్తూరు నగరం విస్తీర్ణం పెరిగినందున అదనపు సిబ్బందిని నియమించాలని పెండింగ్లో ఉన్న యూనిఫారం, చెప్పులు, నూనె, సోపులు ఇవ్వాలని వర్షాకాలం అయినందున ప్రతి ఒక్క కార్మికులకు ఆడ మగ అనే తేడా లేకుండా రైన్ కోట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసమే కాకుండా చిత్తూరు నగర పరిశుభ్రం కోసం సంబంధిత అధికారులతో కార్మిక సంఘం నాయకులతో జాయింట్ మీటింగ్ వేసి చర్చించి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, చిత్తూరు నగర పరిశుభ్రం పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటియుసి నగర కార్యదర్శి దాసరి చంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ రమాదేవి, నాయకులు గోపీనాథ్, మణి, విజయ్ కుమార్, డిహెచ్పిఎస్ దామోదరం, రఘుతో పాటు చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పర్మనెంట్, ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు దొరస్వామి, జయశంకర్, విజయ్ కుమార్, సురేష్, చంద్ర, సుగుణ, గంగయ్య, వినాయక, వరలక్ష్మి, రమణి, రాణి, సుకన్య, మంగమ్మ, ఈశ్వర్, మునిరత్నం, సుభాషిని, బుల్లెమ్మ, కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

'మన్నవరం' కథ కంచికి..!

(మొదటి పేజీ తరువాయి) విడతలో రూ.4,800 కోట్లు వెచ్చించి టర్బైన్లు, జనరేటర్లు, బాయిలర్ల తయారు చేయాలని నిర్ణయించారు. మన్నవరం వద్ద ఎన్ బీపీపీల్ ప్రాజెక్టు ఏర్పాటుకు కృషి చేసింది దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి. అయితే ఈ ప్రాజెక్టుకు భూమి పూజ చేయకుండానే వైఎస్ రాజశేఖర్ రెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో 2009 సెప్టెంబరు 2న దుర్మరణం చెందిన సంగతి మనకు తెలిసిందే. మన్నవరం వద్ద ఈ రెండు ప్రభుత్వ రంగ దిగ్గజ సంస్థలు ప్రాజెక్టు నిర్మాణానానికి శ్రీకారం చుట్టడంతో ఈ ప్రాంతానికి ప్రపంచ పటంలో ప్రత్యేక స్థానం లభించింది. మొదట్లో ఈ పరిశ్రమ పనులు చాలా వేగంగా జరిగాయి. ఆ తరువాత ఈ రెండు సంస్థల మధ్య ఏం జరిగిందో కానీ... అనతికాలంలోనే పనుల్లో వేగం తగ్గింది. ఈ రెండు ప్రభుత్వ రంగ సంస్థలు కలసి రూ.360కోట్లు ఖర్చు చేశాయి. వంద మందికి ఉపాధి కల్పించాయి. బొగ్గు, బూడిద నిర్వహణ పరికరాల విడి భాగాలు తయారు చేయడం ప్రారంభించాయి. ఇక ఈపీసీ విధానంలో రూ.2,700కోట్లు ప్రాజెక్టులు... ఎన్ టీపీసీ, జెన్ కు విడిభాగాల తయారీ ఆర్డర్లు కూడా తెచ్చుకున్నాయి. 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో యూపీఏ కూటమి ఓటమి చెంది... ఎన్ డీఏ కూటమి అధికారంలోకి రావడం 'మన్నవరం' ప్రాజెక్టుకు శాపంగా మారింది. నరేంద్రమోదీ ప్రధానమంత్రి అయ్యాక ఈ ప్రాజెక్టుపై పూర్తిగా నిర్లక్ష్యం వహించారు. తిరుపతి పార్లమెంటు సభ్యులు పలు పర్యాయాలు లోక్ సభలో ఈ మన్నవరం ప్రాజెక్టు సమస్య లేవనెత్తినా... మోదీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. వైసీపీ అధికారంలోకి వస్తే మన్నవరం ప్రాజెక్టుకు ప్రాణం పోసి... తన తండ్రి కల నెరవేరుస్తానని ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో హామీ ఇచ్చారు. 2019లో ఆయన ముఖ్యమంత్రి అయినప్పటికీ మన్నవరం ప్రాజెక్టు గురించి ఏమాత్రం పట్టించుకోలేదు. 2022 జూన్ 23న మన్నవరం కూతవేటు దూరంలోనే పాదరక్షల పరిశ్రమకు వైఎస్ జగన్ భూమిపూజ చేశారు. అయితే ఆనాడు మన్నవరం ఎన్ బీపీపీఎల్ పరిశ్రమ గురించి ఆయన ఒక్కమాట కూడా మాట్లాడలేదు. ఇక తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మన్నవరం ప్రాజెక్టుకు నిధులు విడుదల చేయించి... ఈ ప్రాంత యువతకు ఉపాధి కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తన 'యువగళం' పాదయాత్రలో హామీ ఇచ్చారు. అంతకు మునుపు 2014 ఎన్నికల సందర్భంగా చంద్రబాబునాయుడు కూడా ఇదే తరహా హామీ ఇచ్చారు. ఎన్ బీపీపీఎల్ పరిశ్రమ విషయంలో చంద్రబాబునాయుడు, వైఎస్ జగన్, నారా లోకేష్ వీరు ముగ్గురూ మాట తప్పారు. వీరి నిర్లక్ష్యంగా కారణంగా ఈ పరిశ్రమ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ఇక ఇపుడు ఈ పరిశ్రమకు కేటాయించిన భూమిని వెనక్కు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇదే విషయమై సోమవారం ఉదయం విజయవాడ నుంచి వర్చువల్ విధానంలో పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, ఏపీఐఐసీ మేనేజింగ్ డైరెక్టరు అభిషిక్త కిషోర్, తిరుపతి కలెక్టరు డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ లతో కలసి ఎన్ బీపీపీఎల్ పరిశ్రమ ప్రతినిధులతో వర్చువల్ విధానంలో మాట్లాడారు. సదరు పరిశ్రమలో వినియోగంలో లేని సుమారు 600 ఎకరాల అంశంపై సమీక్షించారు. పరిశ్రమ వినియోగంలో లేని 600 ఎకరాలను తిరిగి ప్రభుత్వానికి అప్పగించాలని... తద్వారా ఏదైనా నూతన పరిశ్రమలకు సదరు భూమిని కేటాయించి పరిశ్రమల అభివృద్ధికి ఉపయోగించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ వారి పరిధిలో ఈ అంశం ఉన్నందున తామేమీ చెప్పలేమని ఈ సందర్భంగా ఎన్ బీపీపీఎల్ అధికారులు స్పష్టం చేశారు. దీంతో కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపడానికి తగు చర్యలు తీసుకోవాలని ఏపీఐఐసీ మేనేజింగ్ డైరెక్టరుకు పరిశ్రమలశాఖ కార్యదర్శి సూచించారు. ప్రస్తుత పరిణామాలను బట్టి చూస్తే 'మన్నవరం' భూమిని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కు తీసుకుంటోందని స్పష్టమవుతోంది. ఇదే జరిగితే మన్నవరం ఎన్ బీపీపీఎల్ పరిశ్రమ చరిత్ర అనే కాలగర్భంలో కలవడం ఖాయం.

ఏనుగుల నుండి పంటలను కాపాడండి

(మొదటి పేజీ తరువాయి) మండలాలలో రైతు పొలాలపై ఏనుగులు స్వైర విహారం చేస్తున్న ఫారెస్ట్ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు ఉన్నారు. చంద్రగిరి మండలంలో మామిడి అరటి జామ, చెట్లు ధ్వంసం చేశాయి. చిన్న గొట్టి మండలంలో రైతు వేసుకున్నటువంటి కోతకు వచ్చినటువంటి 100 బస్తాలు పండే వరిని తినేస్తాయి. దీన్ని ఏపీ రైతు సంఘం తీవ్రంగా ఖండిస్తోంది. రైతులు వేసుకున్న టమేటా పంటలపై పడి మొత్తం ధ్వంసం చేశాయి. ఈరోజు టమేటా రేటు ఒక బాక్స్ 1300 నుంచి 1600 వరకు ధర ఉంది.ఎకరా టమేటా వేయి బాక్సులు దాకా పంట పండే అవకాశం ఉన్న ఏనుగులు దాడి వల్ల ఆ టమాటా మొత్తం చేతికొచ్చిన పైరు పూర్తిగా పాడైపోయాయి. కాయలు ధ్వంసం అయిపోతున్నాయి. ఒక ఎకరా టమేటా పైరు పెట్టాలంటే రెండు లక్షల రూపాయలు ఖర్చు అవుతాది ఇప్పుడు పెట్టిన రెండు లక్షలతో పాటు వచ్చే ఆదాయము 10 లక్షలు రైతులకు నష్టం జరిగింది. ఇంతవరకు ఆ రైతుల గోడు పట్టించుకునే వాడే కరువయ్యారు ఫారెస్ట్ అధికారులు, హార్టికల్చర్ అధికారులు రెవెన్యూ అధికారులు ఏనుగులు రైతు పొలాలపై పడి ధ్వంసం చేసిన గ్రామాలు గాని రైతులతో గాని మాట్లాడలేదు. రైతులు కోసమే మా ప్రభుత్వము ఉందని చెప్తున్నా ఎమ్మెల్యేలు మంత్రులు ఏమాత్రం స్పందించలేదు. ఫారెస్ట్ అధికారులకు చెప్పిన ఫారెస్ట్ అధికారులు ఏనుగులను దారి మళ్లించడానికి ఏమాత్రం ప్రయత్నం చేయలేదు. రైతు ఎలా బతకాలి రెవెన్యూ అధికారులు హార్టికల్చర్ అధికారులు ఫారెస్ట్ అధికారులు రైతు పొలాలు దగ్గరికెళ్ళి రైతులు జరిగిన పంట పంట నష్టాన్ని నేరుగా పరిశీలించి, ఆ నష్టపరిహారాన్ని ప్రభుత్వం ద్వారా ఇప్పించాలని ఏపీ రైతు సంఘం డిమాండ్ చేస్తుంది. రైతుల గురించి పట్టించుకోకపోతే ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతావని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కన్వీనర్ శ్రీనివాసులు, చంద్రగిరి నియోజకవర్గ రైతు నాయకులు పద్మనాభరెడ్డి, రైతులు మల్లికార్జున, చెంగల్ రాయుల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు సోమవారం శ్రీకాళహస్తిలో ఘనంగా నిర్వహించారు. పీసీసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సముద్రాల బత్తెయ్యనాయుడు ఆధ్వర్యంలో పీపుల్స్ నర్సింగ్ హోమ్లో ఈ వేడుకలు జరిపారు. సోనియాగాంధీ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఈ సందర్భంగా వారు కోరుకున్నారు. సోనియాగాంధీ జన్మదినం పురస్కరించుకుని అభిమానులకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నేత ఇర్ల గోపి, శెట్టిపల్లి శివయ్య, ఎస్ నాగూరయ్య, గల్లా రమణయ్య మోహన్ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-పెళ్లకూరు: భూ సమస్యల పరిష్కారం రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసినట్టు తహసీల్దారు ద్వారకానాథ్ రెడ్డి తెలియజేశారు. కలవకూరులో జరిగిన రెవెన్యూ సదస్సులో ప్రజల నుండి వచ్చిన అర్జీలను సేకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మార్వో ద్వారకానాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 8వ తేదీ వరకు అన్ని గ్రామ పంచాయతీలలో రెవిన్యూ సదస్సులో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేష్, కాగుటూరు గోపాల్ రెడ్డి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్ బాయ్ గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోండి

ప్రత్యేకాధికారి వెంకట్ రాజు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ యంత్రాంగం సిద్ధంగా ఉందని, రెవెన్యూ సదస్సులో అందజేసిన ప్రతి వినతి పత్రానికి పరిష్కారం దిశగా రెవెన్యూ అధికారులు కృషి చేస్తున్నారని రెవెన్యూ సదస్సు ప్రత్యేక అధికారి వెంకటరాజు పేర్కొన్నారు. మండలంలోని ఆలత్తూరు గ్రామంలో సోమవారం రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సదస్సుకు సమస్యలు పై వినతి పత్రాలు ప్రజలు అందించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ మీ వినతి పత్రానికి నెల రోజులు మీ భూ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. పేద ప్రజలకు ఈ సదస్సు ఎంతో ఉపయోగకరమన్నారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్పీపి హయాంలో రీ సర్వే వల్ల వచ్చిన సమస్యలు పరిష్కరించుకోవాలని రైతులకు సూచించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ఈ కూటమి ప్రభుత్వం సదస్సులు ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక ఉద్దేశముతో ఏర్పాటు చేశారు. ఈ సభలను జనవరి 8వ తేదీ వరకు జరుగుతాయన్నారు. డీ-పట్టా సమస్యలు వివాదాలకు ప్రధానమైన వాటిని పరిష్కరించడంలో అధికారులు శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. రెవెన్యూ సదస్సులను ఒక యజ్ఞంలా నిర్వహిస్తున్నామన్నారు. అన్నిరకాల భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా సదస్సులో ప్రజల వినతలను స్వీకరిస్తున్నామన్నారు. సదస్సుల నిర్వహణలో అధికారులు తప్పుచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ రెవెన్యూ సదస్సులో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు మావిళ్లపల్లి సుధాకర్ నాయుడు, రెవెన్యూ అధికారులు సీనియర్ అసిస్టెంట్ మించల నల్లయ్య, మండల సర్వేయర్ రాజ్ కుమార్ నాయక్, వీఆర్వో భాస్కర్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ మల, మూత్ర విసర్జన నిషేధం

మున్సిపల్ కమిషనర్ కె.చిన్నయ్య

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆదేశాల మేరకు సూళ్లూరుపేట పురపాలక సంఘములో బహిరంగ మల, మూత్ర విసర్జన చేయుటను నిషేధించటమైనది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు పురపాలకసంఘం పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పట్టణం లోని పొదుపు మహిళా స్వయం సహాయక సభ్యులు, వార్డు సభ్యులతో కలిసి బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత పురపాలక సంఘంగా తీర్మానించారు. కావున ప్రజలంతా సహకరించాలని కోరారు అలా కాక బహిరంగ ప్రదేశాలలో మల విసర్జన చేసిన వారికీ రూ.50 మూత్రవిసర్జన చేసిన వారికి రూ.30 జరిమానా విధించబడునని తెలియజేశారు.

రేపు రాష్ట్రపతి ద్వారా అవార్డును అందుకోనున్న బొమ్మసముద్రం సర్పంచ్

విశాలాంధ్ర-చిత్తూరు: ఐరాల మండలం బొమ్మసముద్రం గ్రామపంచాయతీ సర్పంచ్ రఘు బుధవారం రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ పురస్కారాన్ని అందుకో నున్నారు. ఇటీవల పంచాయతీ ఆరోగ్య విభాగంలో జాతీయ స్థాయిలో ఉత్తమ పంచాయతీగా బొమ్మసముద్రం ఎంపికైంది. ఇందులో భాగంగా బుధవారం దేశ రాజధాని ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ గ్రామపంచాయతీ సర్పంచ్ రఘుతో పాటు ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శి, జిల్లా పరిషత్ సీఈఓ రవికుమార్ నాయుడు, డిపిఓ సుధాకర్ ఈ పుష్కారాన్ని అందుకోనున్నారు. ఇందులో భాగంగా ఈ గ్రామ పంచాయతీకి కేంద్ర ప్రభుత్వం కోటి రూపాయలు నజరానాను ప్రకటించింది.

అదానీ ముడుపుల వ్యవహారం నిగ్గు తేల్చాలి

- కార్పొరేట్ల అనుకూల ప్రభుత్వాలను సాగనంపాలి
- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ టీ.జనార్ధన్

విశాలాంధ్ర-పుంగనూరు: విద్యుత్ కొనుగోలు వ్యవహారంలో అదాని నుండి ప్రభుత్వ నేతలకు భారీగా ముడుపులు అందాయని ప్రపంచ వ్యాప్తంగా గగ్గోలు పెడుతున్న నేపథ్యంలో దీనిపై సమగ్ర దర్యాప్తు జరపాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ టి. జనార్ధన్ డిమాండ్ చేశారు. సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు సోమవారం పుంగనూరు మండల కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో తహశీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ కుంభ కోణాల వలన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తో సహా పలువురికి ముడుపులు ముట్టిన నేపథ్యంలో రాష్ట్ర ప్రజలపై లక్ష కోట్లకు పైగా భారం పడబోతుందని పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ట్రూ ఆఫ్ చార్జీల పేరున ప్రభుత్వాలు నెలవారి రూ.200 నుండి రూ.500 దాకా బిల్లులు పెంచారని, ఈ కుంభకోణంతో మరింతగా ప్రజలపై భారం పెరిగే అవకాశం ఉందన్నారు. దేశవ్యాప్తంగా ధరలు ఆకాశాన్ని అంటుతున్నా,కేంద్రానికి చీమ కొట్టినట్లు కూడా లేదని విమర్శించారు. దేశంలో నిరుద్యోగ సమస్య, ద్రవ్యోల్బణం తారా స్థాయికి చేరిందని అన్నారు. మణిపూర్లో ప్రత్యేక దళాల చట్టానికి మరింత పదును పెట్టేలా కేంద్రం ఏకపక్ష నిర్ణయాలు చేస్తోందని తద్వారా శాంతిభద్రతలు. మరింత క్షీణించ బోతున్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ సామాన్య, మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తు న్నోందని ఇలాంటి చర్యలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమం తీసుకొచ్చేందుకు సిపిఐ కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి రామ్మూర్తి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు మున్నా, మన్సూర్, సోము, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో వేరే రైతు పేరుతో ఉన్న మా భూములను మార్చండి

విశాలాంధ్ర-సత్యవేడు: ఆన్‌లైన్‌లో వేరే రైతు పేరుతో నమోదైన మా భూములను మార్చాలని మండల పరిధిలోని ఇరుగుళం బాధిత రైతులు పలువురు రెవెన్యూ అధికారులకు విన్నవించారు. సోమవారం ఇరుగుళం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సర్పంచ్ శేఖర్ అధ్యక్షతన తహసిల్దారు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నోడల్ అధికారి, డిప్యూటీ సర్వేయర్ ప్రసాద్ రావు పర్యవేక్షణలో రెవెన్యూ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంఈఓ రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా భూ సంబంధిత సమస్యలపై రైతులు పలువురు అధికారులకు వినతుల సమర్పించారు. తమ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబరు 475/2లో 0-73 సెంట్లు స్వాధీన అనుభవంలో ఉన్న భూములను ఆన్లైన్లో వేరే రైతు మురలి రెడ్డి పేరుతో నమోదు చేసినట్టు రైతు కాశీ ప్రతాప్ రెడ్డి విన్నవించారు. అదే సమయంలో సర్వే నెంబరు 900లో 0-48 సెంట్లు కూడా అదే రైతు పేరుతో ఆన్లైన్లో నమోదు చేశారని మరో రైతు ఆరోపించారు. దీంతోపాటు తమ భూములు దాదాపు 6 ఎకరాలు కూడా మురలి రెడ్డి పేరుతో ఆన్లైన్లో నమోదు అయిందని బాధిత రైతులు మహేష్ రెడ్డి, సుప్రియ, పవిత్ర, బాలకృష్ణ, వెంకటరమణ, కృష్ణమూర్తి, యశ్వంత్ ఫిర్యాదు చేశారు. వీటిని పరిశీలించి న్యాయం చేయాలన్నారు. తమ పేరుతో ఉన్న భూములను ఆన్లైన్లో వేరే రైతు పేరుతో ఎలా నమోదు చేస్తారని బాధిత రైతులు ప్రశ్నించారు. అంకాలమ్మ దేవాలయం పేరుతో ఉన్న సర్వే నెంబరు 508 లోని 1-39 సెంట్లు భూమిని సర్వే చేసి ఆన్లైన్లో నమోదు చేయాలని సురుటుపల్లి దేవాదాయ శాఖ కంప్యూటర్ డేటా ఆపరేటర్ పరంధామయ్య విన్నవించారు. దీంతోపాటు రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు తదితర సమస్యలపై రెవెన్యూ సదస్సులో వినతులు వచ్చాయి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటలకు వివిధ సమస్యలపై ప్రజల నుంచి అధికారుల బృందం వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ చంద్రశేఖర్, సచివాలయ సర్వేలు వెంకటేశులు, మధు, వీఆర్వోలు వినోద్ కుమార్, నాగార్జున, పంచాయతీ సెక్రెటరీ హరీష్, రాజేష్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

నా సొంత నిధులతో పోలేరమ్మ ఆర్చి నిర్మాణాలు జరుగుతాయి: కురుగొండ్ల

విశాలాంధ్ర-వెంకటగిరి: పట్టణంలో క్రాస్ రోడ్డు వద్ద పాల కేంద్రం వద్ద నిర్మించనున్న పోలేరమ్మ ఆర్చిలను తన సొంత నిధులతో నిర్మిస్తానని వెంకటగిరి శాసనసభ్యులు కురుకుండ రామకృష్ణ తెలిపారు. సోమవారం ఆర్చి నిర్మాణం జరుగుతున్న ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పేరు పొందిన జాతరగా పోలేరమ్మ జాతరను విస్తృత ప్రచారం కల్పించుటకు ఈ నిర్మాణాలు జరుపుతున్నట్లు తెలిపారు. భక్తులకు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ జాతరకు రాష్ట్ర వ్యాప్తంగా కాక దేశ విదేశాల నుంచి భక్తులు హాజరవుతారని వీలైనంత త్వరగా వచ్చిన వచ్చే జాతర నాటికి నిర్మాణాలు పూర్తి చేస్తామని తెలిపారు. ఆర్చి నిర్మాణాల దృష్ట్యా ట్రాఫిక్ మళ్లింపును ప్రజలందరూ స్వాగతించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పులుకుల రాజేశ్వరరావు పొనుగోటి విశ్వనాథం, ఏలేశ్వరం రామచంద్ర నాయుడు, పొలం రెడ్డి కోటిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-తొట్టంబేడు: ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలు సోమవారం తొట్టంబేడు మండలం చంద్రబాబునాయుడు కాలనీలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు చేశారు. ఇందులో భాగంగా చంద్రబాబునాయుడు కాలనీలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అదేవిధంగా ఆ కాలనీ వాసులకు అన్నదానం చేశారు. సోనియాగాంధీ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ నాయకులు కరీముల్లా, మునిరాజా, ఆంటోనీ, తిరుపాల్, రేణిగుంట మండల నాయకులు రాహుల్, చిరంజీవి, ప్రభాస్, బాబు, సాయి, శ్రీకాళహస్తి మండల నాయకులు నవీన్, ధన కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులపై మోహన్ బాబు బౌన్సర్ల దాడి

పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర-చంద్రగిరి: సుమన్ టీవీ రిపోర్టర్ ఉమాశంకర్, కెమెరామెన్ నరసింహపై శ్రీ విద్యానికేతన్ ఇంటర్నేషనల్ పాఠశాలకు ఎదురుగా మోహన్ బాబు బౌన్సర్లు దాడి చేశారు. వారికి చెందిన కెమెరాలు సెల్ ఫోన్‌లు లాక్కొని ధ్వంసం చేశారు. వారి దాడి నుండి తప్పించుకున్న ఉమాశంకర్, నరసింహ చంద్రగిరి సీఐ సుబ్బరామిరెడ్డికి ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. విధి నిర్వహణలో భాగంగా వారు ఎ.రంగంపేట సమీపంలో గల శ్రీ విద్యానికేతన్ ఇంటర్నేషనల్ స్కూలుకి ఎదురుగా రహదారిపై నిలబడి వీడియో షూట్ చేస్తుండగా బౌన్సులర్లు వచ్చి అడ్డుకున్నారని మేము విలేకరులమని వార్త కోసం ఇక్కడ వీడియో రికార్డు చేయడానికి వచ్చామని తెలుపగా ఇక్కడ రికార్డు చేయకూడదని మా విధులకు ఆటంకం కలిగిస్తూ అభ్యంతరం వ్యక్తం చేసి మాతో గొడవ పడ్డారని తెలిపారు. ఇంతలో అక్కడికి చేరుకున్న పిఆర్ఓ సతీష్ మాతో మాట్లాడుతుండగానే కొంతమంది బౌన్సర్లు మరికొంతమంది సెక్యూరిటీ గార్డ్‌లు మమ్మల్ని విచక్షణ రహితంగా కొట్టి గాయపరిచారన్నారు. అనంతరం వారి వాహనంలోకి ఎక్కించుకొని లోపలికి తీసుకెళ్లే ప్రయత్నం చేయగా మేము ప్రతిఘటించటంతో మమ్మల్ని బలవంతంగా స్కూల్ కాంపౌండ్ లోపలికి తీసుకెళ్లి మా కెమెరాలు సెల్ ఫోన్లు తీసుకుని వాటిని ధ్వంసం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వారి దాడికి భయపడి తాము వెనుదిరిగి చంద్రగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని పోలీస్ ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.

తిరుచానూరు వార్షిక బ్రహ్మోత్సవాల విజయవంతంపై

సీఎం చంద్రబాబు అభినందనలు

విశాలాంధ్ర - తిరుపతి : తిరుచానూరులో కార్తీక బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడం పట్ల సిఎం చంద్రబాబు నాయుడు సోమవారం టిటిడిని అభినందించారు. వేదికపై తన అభినందనలను పోస్ట్ చేస్తూ, "తిరుచానూరులో శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల దివ్య వైభవాన్ని వీక్షించడం నిజంగా ఆనందంగా ఉందన్నారు. ఈ పవిత్రమైన పండుగ తమ హృదయాలను నింపడానికి అమ్మవారి అనంతమైన అనుగ్రహానికి ప్రగాఢ చిహ్నంగా పనిచేస్తుందన్నారు. ఆధ్యాత్మిక ఉత్సాహంతో, మన సంప్రదాయాలు ఉట్టిపడేలా జరిపారన్నారు. టిటిడి ప్రణాళికాబద్ధంగా ముందు చూపుతో ఏర్పాట్లు చేసుకుని క్షేత్ర స్థాయిలో అమలు చేయడం వల్ల భక్తులందరికీ అమ్మవారి ఆశీస్సులు అందేలా చేశారని సిఎం అభినందించారు". ఈ ఏడాది తిరుచానూరులో వార్షిక బ్రహ్మోత్సవాలు నవంబర్ 28న ప్రారంభమై డిసెంబర్ 6న ముగిశాయి. పంచమీ తీర్థం సందర్భంగా పవిత్ర పద్మ పుష్కరిణిలో వేలాది మంది భక్తులు పంచమి తీర్థ స్నానం ఆచరించేందుకు టిటిడి ఏర్పాట్లు చేసింది. టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు ఆదేశాల మేరకు టిటిడి యంత్రాంగం, జిల్లా పోలీసులు, తిరుచానూరు పంచాయతీ అధికారులు సమన్వయంతో భక్తులకు అన్నప్రసాదం, తాగునీరు, పారిశుధ్యం, క్యూలైన్ల నిర్వహణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ వంటి పలు ఏర్పాట్లు చేశారు. టిటిడి చేసిన ఏర్పాట్లపై భక్తులు హర్షం వ్యక్తం చేయడం పట్ల సిఎం చంద్రబాబు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

రెవెన్యూ సదస్సులను పకడ్బందీగా నిర్వహించాలి

విశాలాంధ్ర-పాలసముద్రం: నేటి నుంచి జనవరి 8 వ తేదీ వరకు నిర్వహించే గ్రామ రెవిన్యూ సదస్సులను పకడ్బందీగా నిర్వహించాలని మొదటి రెవెన్యూ సదస్సు కృష్ణ జమ్మాపురం పంచాయతీ నుండి ప్రారంభమవుతుందని తాసిల్దార్ అరుణ కుమారి అన్నారు. సోమవారం నాడు రెవెన్యూ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేయాలని అదేవిధంగా ఎక్కడ అవినీతికి తావు లేకుండా పనిచేయాలన్నారు. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు అని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్వేర్ గణేష్ ఆర్ ఐ వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

రెవెన్యూ సదస్సుకు అధిక సంఖ్యలో అర్జీలు

విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలంలోని దుర్గ సముద్రం గ్రామ పంచాయతీలో సోమవారం స్థానిక సచివాలయం నందు రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ఆర్డిఓ భవాని హాజరయ్యారు. ఆర్డిఓ మాట్లాడుతూ రైతులు రెవెన్యూ సదస్సులు సద్వినియోగపరచుకోవాలని భూ సమస్యలు తప్పిదాలున్న ఈ సదస్సు నందు అర్జీలు ఇచ్చిన వారికి 45 రోజుల్లోగా పరిష్కారం చేస్తామని తెలిపారు. అడంగలు తప్పిదాలు సర్వే నెంబర్లు పొరపాటున రైతు అనుభవంలో ఉన్న భూమిని రైతులే సాగు చేసుకునేలా చర్యలు చేపడతారని తెలిపారు. పాసుబుక్కున్న యజమాని మరణించిన ఎడల సాగుభూమి భార్య పిల్లలకు చెందేలా రెవెన్యూ సదస్సులు ఉపయోగపడతాయని తెలిపారు . ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హనుమంత వీఆర్వో బాలాజీ రెవెన్యూ సిబ్బంది పంచాయతీ సిబ్బంది స్థానిక రాజకీయ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను

ఆశీర్వాదించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

విశాలాంధ్ర -పిచ్చాటూరు : పిచ్చాటూరు మండలం కొత్త శివగిరి గ్రామానికి చెందిన టిడిపి సర్పంచ్ మోహన్ నాయుడు కుమారుని పెళ్లి తమిళనాడు తిరువళ్లూరు కళ్యాణ మండపంలో డిసెంబర్ 5వతేది జరిగింది. ఎమ్మెల్యే హాజరు కాలేనందున ఈరోజు సాయంత్రం 4గం॥లకు తన స్వగ్రామం శివగిరిలో వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మరియు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డి.ఇళంగోవ రెడ్డి, అడవిశంకరిపురం సర్పంచ్ పద్దు రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆగస్తీశ్వరాలయ దుస్థితికి గత పాలకులే కారణం

జీర్ణోద్ధరణ పేరుతో నిధుల దుర్వినియోగం - టెండర్లలో నా ప్రమేయం లేదు :టీడీపీ నేత కన్నలి ప్రతాప్ రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా తొట్టంబేడు మండలం పెద్దకన్నలి గ్రామంలో వెలసిన ఆగస్తీశ్వరాలయ దుస్థితికి గత వైసీపీ పాలకులే కారణమని తెలుగుదేశం పార్టీ నాయకులు కన్నలి ప్రతాప్ రెడ్డి తెలిపారు. జీర్ణోద్ధరణ పేరుతో పైపై మెరుగులు దిద్ది కుంభాభిషేకం నిర్వహించి నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. దానిఫలితంగానే ఈ రోజు చిన్నపాటి వర్షానికి స్లాబు నుంచి నీరు లీకేజీకి కారణమని తెలిపారు. అంతేగాక శ్రీకాళహస్తీశ్వరాలయ పాలనతోపాటు టెండర్ల విషయంలో తన ప్రమేయమేమి లేదని స్పష్టం చేశారు. ఒక పత్రికలో తన కనుసన్నల్లో అన్నీ సాగుతున్నట్లుగా వచ్చిన కథనాన్ని ఖండిస్తూ సోమవారం ఆయన ఆ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో తమ స్వగ్రామం పెద్దకన్నలిలోనున్న ఆగస్తీశ్వరాలయ జీర్ణోద్ధరణ పనులకు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ఆ మేరకు పనులు చేపట్టిన వారు పైపై మెరుగులు దిద్దారుతప్ప ఆలయ మరమ్మతులు గురించి మాత్రం పట్టించుకోలేదన్నారు. అప్పటి ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఈ విషయాన్ని పట్టించుకోలేదన్నారు. కానీ కుంభాభిషేక మహోత్సవాన్ని నిర్వహించారని చెప్పారు. వారు ఆలయ విషయంలో తప్పుల చేసి నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఈ విషయమై వచ్చిన ఫిర్యాదుల మేరకు ఆలయ గత కార్యనిర్వాహణాధికారి విచారణకు ఆదేశించిన విషయాన్ని గుర్తుచేశారు. సదరు అధికారి బదిలీపై వెళ్లడంతో విచారణ సాగలేదన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆగస్తీశ్వరాలయ స్లాబు నుంచి ఉరుపు వస్తోందని తెలిపారు. ఈ విషయాన్ని గ్రామస్తుల తరపున ప్రస్తుత ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. స్పందించిన ఆయన ఆలయ మరమ్మతులకు హామీ ఇచ్చారని తెలిపారు. అంతేగాక శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలనలో తన జోక్యమేమీ లేదన్నారు. ఆలయ టెండర్లు తన కనుసన్నల్లోనే జరుగుతున్నాయనేది అవాస్తవమని చెప్పారు. ఎక్కడ కూడా తాను కానీ తనకు సంబంధించిన వ్యక్తులకు కానీ టెండర్లను తీసుకోలేదనే వాస్తవాన్ని గ్రహించా లన్నారు. రాజకీయాల్లో ఉన్నప్పటికీ అధికారాన్ని ఉపయోగించుకుని దుర్వినియోగానికి ఎప్పుడూ ఎక్కడా పాల్పడలేదని స్పష్టం చేశారు. ఎటువంటి తప్పులు చేయకపోయినా చేసినట్లు చూపి ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించుకోవాలని సూచించారు. ఇకపై ఇటువంటి నిరాధర ఆరోపణలు చేస్తే న్యాయపరమైన చర్యలకు ఉపక్రమించాల్సి ఉంటుందని తెలిపారు.

చెంగయ్యపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం భజరంగదళ్, ఏబీవీపీ గూండాలు దాడి చేసి దూషించడాన్ని నిరసిస్తూ తక్షణం ముద్దాయిల అరెస్టు చేసి శిక్షించాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 11 గంటలకు ఎస్ వి యూనివర్సిటీ ముఖ ద్వారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేసి అనంతరం ఎస్వీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య పాపారావును కలిసి వినత పత్రం ఇవ్వడం జరిగింది. ఎస్వీ యూనివర్సిటీకి దేశంలోనే ఉన్నతమైన పేరు ప్రఖ్యాతలు కలిగి ఎంతోమంది విద్యావంతుల్ని తీర్చిదిద్దడంలోకాని దేశ ,రాష్ట్ర, పాలకులుగా తీర్చిదిద్దిన ఘన చరిత్ర విశ్వావిద్యాలయం ఉన్నది బయట వ్యక్తులు భజరంగదళ్, ఏబీవీపీ కి చెందిన గుండాలు ఒకపథకం ప్రకారం పాఠాలు బోధించే ఉపాధ్యాయుడిపై దాడి చేసి అతని వాహనాన్ని రాళ్లతో ధ్వంసం చేసిన సంఘటనలో ముద్దాయిలను అరెస్టు చేసి శిక్షించాల్సిందే పోయి ఏడ్చేటువంటి బాధితుడైన ఆచార్య పైనే కేసు నమోదు చేయించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. సంబంధిత పోలీసులు ప్రొఫెసర్ చంగయ్య ఫిర్యాదును తిరస్కరించి ఇప్పటివరకు ప్రాథమిక విచారణ కూడాచేపట్టకపోవడం పోలీసుల బాధ్యతారాహిత్యం చాలా స్పష్టంగా కనబడుతున్నది ఈ విషయంగా తిరుపతి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సంఘటనపై రాష్ట్రస్థాయి సదస్సును తిరుపతి నగరంలో నిర్వహించి దళిత ఆదివాసి బలహీన వర్గాలపై మతోన్మాదుల దాడులు దౌర్జన్యాలపై సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకుడు ప్రకటించారుఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా దక్షిణ భారత అధ్యక్షులు పి.అంజయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు పి. గుర్రప్ప చల్లప్ప మేస్త్రి మెమోరియల్ అంబేద్కర్ భవన్ చైర్మన్ పరమ శివం టీటీడీ ఎస్సీ/ ఎస్టీ సంక్షేమ సంఘం లిఅధ్యక్షులు డాక్టర్: ఎం .ప్రసాదరావుఐద్వా జిల్లా నాయకులు సాయి లక్ష్మి బుజ్జి వరలక్ష్మి సిపిఎం నగర కార్యదర్శి వేణుగోపాల్ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి శీను అంబేద్కర్ ఛీఫ్ డాక్టర్ :ఈ గోపి అంబేద్కర్ యువజన సంఘం శివరాజు ఎస్ వి యూనివర్సిటీ విద్యార్థి నాయకులు సదాశివం తదితరులు పాల్గొన్నారు

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-రామకుప్పం: మండల పరిధిలోని కొంగనపల్లి గ్రామంలో సోమవారం ఎన్టీఆర్ సంజీవని ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రజలకు ణాన్యమైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా సంచార వైద్య సేవల వాహనం ద్వారా గ్రామాల్లో తిరుగుతూ వివిధ రకాల రోగాలకు ఉచిత వైద్యం అందించాలన్నదే చంద్రబాబు నాయుడి ఉద్దేశమని తెలిపారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు చలపతి, మాజీ వైస్ ఎంపీపీ చిన్నికృష్ణ, తెలుగుదేశం పార్టీ పంచాయతీ అధ్యక్షులు మునస్వామి, డాక్టర్ తిలక్, ఝాన్సీ రాణి, పార్థసారథి, రోగులు పాల్గొన్నారు.

మెగా పశు వైద్య శిబిరం

జీవాలకు ఉచితంగా చికిత్స, మందులు పంపిణి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, తిరుపతి, రాస్ మహిళా వాణి, శ్రీకాళహస్తి సంయుక్తంగా కె.వి.బి పురం మండలంలోని కొత్తూరు, కొత్తూరు హరిజనవాడ గ్రామాలలో మెగా ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించి గ్రామంలోని పశువులకు, జీవాలకు ఉచితంగా చికిత్స అందించి అవసరమైన మందులు పంపిణీ చేసినట్లు కేంద్ర సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ ఎస్.శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా కృషి విజ్ఞాన కేంద్రం వారు రైతులు కోసం చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి, వ్యవసాయంలో పంటల సాగుతో పాటు, పశుపోషణ ప్రాముఖ్యత గురించి వివరించారు. పశువైద్య శిబిరంలో భాగంగా వచ్చిన ఆవులు, మేకలు, గొర్రెలు, కోళ్ళు మొదలగు జీవాలకు ఆరోగ్య తనిఖీలు నిర్వహించారు. తదుపరి డీవార్మింగ్‌లో భాగంగా పశువులకు పురుగుల మందు, పిరుదుల నివారణ మందు స్ప్రే చేశారు. అనంతరం పశు వైద్య శాస్త్రవేత్త డాక్టర్ డి.అనూష ప్రస్తుతం పశువులలో వచ్చే వివిధ సీజనల్ సమస్యలకు గుర్తింపు లక్షణాలు, నివారణ చర్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కె.వి.కె శాస్త్రవేత్త రాము కుమార్, రాస్ - మహిళా వాణి ప్రాజెక్టు ఆఫీసర్ వెంకటేష్, సిబ్బంది శంకరయ్య, వినోద్, ముఖేష్, స్వరూప, పశు వైద్య సహాయకులు, గ్రామ సర్పంచ్ సుబ్రహ్మణ్యం, రైతులు, పొదుపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పోలేరమ్మ ఆర్చి నిర్మాణానికి ప్రజలందరూ సహకరించాలి

విశాలాంధ్ర- వెంకటగిరి: వెంకటగిరి పట్టణానికి గ్రామ శక్తి పోలేరమ్మ ఆర్చి నిర్మాణానికి వెంకటగిరి క్రాస్ రోడ్ మరియు పాల కేంద్రంలో వద్ద నిర్మాణ పనులు జరుగుతుండడంతో క్రాస్ రోడ్ వద్ద పట్టణానికి వచ్చే రహదారిని మూసివేస్తున్నట్లు వెంకటగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ తెలిపారు ఈరోజు ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులకు ఇబ్బంది లేకుండా రహదారి రూట్ మార్చినట్లు తెలిపారు ప్రజలకు అసౌకర్యమైనప్పటికీ ప్రజలు సహకరించాలని కోరారు.

రాస్‌చే క్యాన్సర్ పై స్క్రీనింగ్, అవగాహన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రాష్ట్రీయ సేవా సమితి (రాస్) ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్, అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. రాస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.వెంకట రత్నం ఆదేశానుసారం, పొదుపు సంఘాల సంచాలకులు వి. నాగరాజు సలహాల మేరకు ఇందిరా నగర్, రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్ట్ ఆవరణలో రాస్, టాటా ట్రస్ట్ వారిచే నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ అవగాహన సదస్సులో విచ్చేసిన మహిళలకు - పురుషులకు డాక్టర్ వెంకయ్య బాబు బృందం క్యాన్సర్ పై పూర్తి అవగాహన కల్పించారు. అందరూ అన్ని పరీక్షలను తప్పక చేసుకునే విధంగా, వారి ఆరోగ్యం పై ముందస్తు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు, సలహాలను అందజేశారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న మహిళలకు, పురుషులకు రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ , గర్భాశయ క్యాన్సర్లకు సంబంధించి అన్ని పరీక్షలను ఉచితంగా చేశారు. ఈ కార్యక్రమంలో టాటా ట్రస్ట్ డాక్టర్ వెంకయ్య బాబు బృందం, సిబ్బంది హేమంత్ కుమార్, రెడ్డికుమారి, అమరావతి, మహేంద్ర, రాస్ మహిళా జ్యోతి ట్రస్ట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటేష్, ఫీల్డ్ ఆఫీసర్ గిరిప్రసాద్, అన్బులగన్, ఇందుమతి, స్వాతి, నాగమణి, జ్యోతి ,శంకరయ్య, మునిరత్నం ట్రస్టీలు రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు భోజనం ప్లేట్ల పంపిణీ

విశాలాంధ్ర-తడ : మండల కేంద్రమైన తడ కండ్రిగ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సుమారు 150 భోజనం ప్లేట్లను సోమవారం దాతలు వితరణ చేసారు. సూళ్లూరుపేట వాస్తవ్యులు నాగభూషణం జ్ఞాపకార్థం వారి కుమారులు సురేంద్ర బాబు దంపతులు తడ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న సుమారు 150 మంది విద్యార్థులకు భోజనం ప్లేట్లు పంపిణీ చేశారు. మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జున రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు దాతలు ముందుకు వచ్చి విద్యాసామగ్రి అందించడం సంతోషదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేంద్ర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు స్థానిక నేత భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు : తహసీల్దార్

విశాలాంధ్ర - పిచ్చాటూరు : పిచ్చాటూరు మండలం, కీలపూడి సచివాలయంలో రైతులకు ఉన్న భూ సమస్యలను పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సులను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని పిచ్చా టూరు మండల తహసీల్దార్ రమేష్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం కీలపూడి సచివాలయంలో తహశీల్దార్ రమేష్ బాబు, తిరుపతి పార్లమెంటు ఉపాధ్యక్షులు కె.సతీష్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును ప్రారం భించారు. ఈ సందర్భంగా కె. సతీష్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం నుంచి జనవరి 8వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా మీ భూమి-మీహక్కు అనే నినాదంతో రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం నిర్వహి స్తుందని తెలిపారు. రైతే రాజు అన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో పిచ్చాటూరు మండల టీడీపీ అధ్యక్షులు ఎమ్. తిరుమల రెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు డి. పద్మనాభ రాజు,సీనియర్ నాయకులు సురేష్ బాబు, మాజీ సర్పంచ్ రామకృష్ణ రాజు, గ్రామ సర్పంచ్ కల్పన, రమేష్ రాజు, రైతులు పాల్గొన్నారు.

అర్జీలను త్వరగా పరిష్కరించాలి:కలెక్టర్

పిజిఆర్ఎస్‌కు 241 అర్జీలు

విశాలాంధ్ర -చిత్తూరు : పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని నూతన గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, ట్రైనీ కలెక్టర్ హిమా వంశీ ,డిఆర్ఓ కె. మోహన్ కుమార్, చిత్తూరు ఆర్‌డిఓ శ్రీనివాసులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ ఎస్ అర్జీల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధికారులు పనిచేయాలని, ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని, ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ-ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. సోమవారం పిజిఆర్ఎస్ కు241 అర్జీలు వచ్చాయని వీటిని త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మైనారిటీలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

-నగరి నియోజకవర్గ శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్

విశాలాంధ్ర - పుత్తూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముస్లిం మైనారిటీలకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నగరి నియోజకవర్గ శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. పుత్తూరు మున్సిపాలిటీకి చెందిన ముస్లిం, మైనారిటీ తెలుగుదేశం నాయకులు పుత్తూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు ఆధ్వర్యంలో నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ.ఎన్డీయే ప్రభుత్వం ముస్లిం మైనారిటీలను అన్ని విధాలుగా ఆదుకుంటుందని, వారికి ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు.బడ్జెట్లో సైతం మైనారిటీల సంక్షేమానికి 4376 కోట్లు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. మైనారిటీలకు రాష్ట్ర ఆర్థిక కార్యక్రమాలలోనూ ఉపాధి అవకాశాల లోనూ సమాన అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈద్గా దగ్గర ఉన్న షాదీమహల్ నందు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, భవానీనగర్ లో ఉన్న ఖబరస్తాన్ కు ప్రహరీగోడ నిర్మించాలని నగరి ఎమ్మెల్యే పుత్తూరు పట్టణ ముస్లిం మైనారిటీలు కోరారు.

కాఫ్రికార్న్‌ఫుడ్ ఫ్యాక్టరీ కార్మికుల తొలగింపుపై

కొనసాగుతున్న రిలేనిరాహార దీక్ష

విశాలాంధ్ర-సత్యవేడు:సత్యవేడు మండలం చిన్నఈటిపాకం పంచాయతీ పాలగుంట కాఫ్రికార్న్ ఫుడ్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న పలువురు కార్మికులను పనిలోంచి తొలగించడంపై బాధితులు చేపట్టిన రిలేనిరాహార దీక్ష కొనసాగుతోంది.ఫుడ్ ఫ్యాక్టరీ మెయిన్ గేటు వద్ద చేపట్టిన రిలేనిరాహార దీక్ష సోమవారం ఉధృతమైంది. టిఎన్టియుసి జనరల్ సెక్రటరీ రాము ఆధ్వర్యంలో కార్మికుల ఆందో ళన కొనసాగుతోంది. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ కాఫ్రి కార్న్ ఫుడ్ ఫ్యాక్టరీలో గత 22 సంవత్సరాలుగా కార్మికుల పనిచేస్తు న్నామన్నారు.అయితే ఇంతకు మునుపు కాఫ్రికార్న్ ఫ్యాక్టరీ యజ మాని రాహుల్ జైన్ బ్యాంకులో తీసుకున్న కోట్లాది రూపాయలను చెల్లించకపోవడంతో రెండేళ్ల క్రితం బ్యాంకు యాజమాన్యం ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకున్నారన్నారు. తదనంతరం రాయపూర్కు చెందిన మరో వ్యక్తి బ్యాంకు నుంచి ఈ ఫ్యాక్టరీని కొనుగోలు చేశారన్నారు. ఈ నేపథ్యంలో ఏడాదన్నరపాటు ఫ్యాక్టరీ సజావుగా కొనసాగిందన్నారు. అయితే ఫ్యాక్టరీ నష్టాల బారిన పడిందన్న కుంటి సాకుతో పనిలో నుంచి తొలగింపుకు గత నెల చివర్లో కంపెనీ యాజమాన్యం నోటీసులు ఇచ్చిందన్నారు.అయితే కార్మికులను కొనసాగించాలని నోటీసులకు సమాధానం ఇచ్చిన బేఖాతరు చేయక డిసెంబర్ ఒకటి నుంచి పనిలో నుంచి తొలగించి బయటకు గెంటేసినట్టు ఆయన ఆరోపించారు. పనిలో నుంచి తొలగించ డంతోపాటు గ్రాజిటీ మొక్కుబడిగా చెల్లించి చేతులు దులుపు కోవడానికి కంపెనీ యాజ మాన్యం ప్రయత్నించడంపై ఆందోళన చేశారు.పలు కుటుంబాల జీవనాధారులు ఈ కంపెనీపై ఆధారపడి ఉన్నట్టు ఆయన గుర్తు చేశారు.ఈ నేపథ్యంలోనే డిసెంబర్ 7వ తేదీ నుంచి బాధిత కార్మికులందరూ రిలే నిరాహార దీక్షకు పూనుకున్నా మన్నారు.తమకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగు తుందన్నారు.ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించి బాధిత కార్మికులందరికీ న్యాయం చేయాలని ఆయన కోరారు.ఈ ఆందోళన కార్యక్రమంలో బాధిత కార్మికులు పాండు రంగయ్య, మారిముత్తు, రవికుమార్,మణి బాబు,పయని, జార్జ్,ప్రసాద్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

నిరంతర వైద్య విద్య కార్యక్రమం

విశాలాంధ్ర-తిరుపతి: ఎస్వి వైద్య కళాశాల నందు వైద్య అధ్యాపకులకు, నిరంతర వైద్య విద్య కార్యక్రమం లో భాగంగా బిబేసిక్ కోర్స్ ఇన్ మెడికల్ ఎడ్యుకేషన్‌లి మూడు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఎస్వీ వైద్య కళాశాల మెడికల్ ఎడ్యుకేషన్ విభాగం మరియు తమిళనాడు సీ.ఎం.సి వేలూరు వైద్య కళాశాల వారి ఆధ్వర్యంలో డిసెంబర్ 09 నుండి 11 వరకు నిర్వహించబడునని తెలిపారు. ఏ శిక్షణ కార్యక్రమంలో 30 మంది వైద్య అధ్యాపకులు వైద్య విద్య బోధనలో నూతన పద్ధ తులు గురించి పూర్తి శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు అని వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.ఎ.చంద్రశేఖరన్ ఈ సందర్భంగా తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతుల గురించి వైద్య అధ్యాపకులకు నేషనల్ మెడికల్ కమిషన్ (న్యూఢిల్లీ) వారి ఆదేశాల మేరకు వైద్య విద్యలో తీసుకోవలసిన జాగ్రత్తలు మెలుకు వలు గురించి వారికి నూతన వైద్య విద్య బోధన పద్ధతుల గురించి వైద్య అధ్యాపకులుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుం దన్నారు. అదేవిధంగా యుజి. పీజీ వైద్య విద్యార్థులకు వైద్య విద్యను అభ్య సించేటప్పుడు ఇలాంటి వర్క్ షాప్స్ ఎంతైనా అవసరమని తెలి పారు. ఈ కార్యక్రమంలో రుయా హాస్పిటల్ సూపరిం టెండెంట్ డాక్టర్ జి.రవి ప్రభు, ప్రసూతి ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పార్థసారథి రెడ్డి, నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఏ.ఎస్.కిరీటి, సిఎంసి వేలూరు వైద్య కళాశాల (అబ్జర్వర్) పర్యవేక్షకులు డాక్టర్ రమ్య, జనరల్ మెడిసిన్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ సునీత, డాక్టర్ డి.ఎస్.ఎన్ మూర్తి, డాక్టర్ ప్రసంతి డాక్టర్ ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

సంచార జాతులకు ఉచిత విద్యుత్తు అమలు చేయాలి

విశాలాంధ్ర - వెంకటగిరి : బిసి. ఏ. జాబితానందలి అత్యంత వెనుకబడిన సంచార కులాల కుటుంబాలకు 100 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించు సదుపాయం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు అమలు చేయండి.. సంచార జాతుల అభివృద్ధి మండలి రాష్ట్ర కార్యదర్శి తుపాకుల వెంకటేశ్వర్లు తిరుపతి జిల్లా వెంకటగిరి విద్యుత్ శాఖ డిఈఈ ముని చంద్ర మరియు ఏఈ అశోక్ రెడ్డి నేడు వారి కార్యాలయము నందు కలిసి సంచార కులాల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందజేయ విధముగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసి ఉన్నది. అత్యంత వెనుకబడిన సంచార కులాల కుటుంబాలకు ఉచిత విద్యుత్ సదుపాయం కల్పించవలసిందిగా ఇరువురి అధికారులకు వినతి పత్రం అందజేశారు.ఈ విషయమే సంబంధిత ఉన్నత అధికారులతో చర్చించి అత్యంత వెనుకబడిన సంచార కులాల వారికి న్యాయం చేస్తామని తెలియజేసినారు.

రైతుకు సేవా కేంద్రాలలో యూరియా

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండలంలోని వ్యవసాయ రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యవసాయ శాఖ అధికారి భారతి సోమవారం తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాలలో రైతులకు అందుబాటులో యూరియా అందుబాటులో ఉంచామన్నారు. రబీ సీజన్లో రైతులకు ఉపయోగకరంగా అందుబాటులోకి యూరియా కొరత లేకుండా ప్రభుత్వం 14 రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో తీసుకొచ్చిందని వెల్లడించారు. రైతులు రైతు సేవ కేంద్రాల్లో యూరియా అం దుబాటులో ఉందని, రైతులు కొనుగోలు చేయవచ్చని తెలిపారు. రబీ సీజన్‌కి సంబంధించి 2024 -25 సంవత్సరానికి సంబంధించి భవిష్యత్తు అవసరాల దృష్టిలో పెట్టుకుని అందుకు కావలసిన యూరియా యూరిన్ గుర్తించి రైతు సేవ కేంద్రాలు కాటూరు, వి ఎస్ పురం, పార్లపల్లి, బి ఎన్ కండ్రిగ, నీర్పాకోట, ఆర్ అనంతపురం, ప్రస్తుతం ఈ కేంద్రాలలో నిలువులు ఉంచబడినన్నారు. మిగిలిన రైతు సేవా కేంద్రాలలో మంగళవారం దిగుమతి చేస్తామని తెలిపారు, అన్ని రైతు సేవ కేంద్రాల్లో సుమారు 300 ఎం టి ఎస్ వీర రైతులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే అమ్మాలని, అధిక ధరలకు అమ్మితే చర్యలు చేపడతామని ఆయా ఎరువుల దుకాణాల యజమానులకు హెచ్చరించినట్లు ఆమె పేర్కొన్నట్లు వారు తెలిపారు.

ఉచిత మెగా వైద్యశిబిరం

విశాలాంధ్ర -గూడూరు : స్థానిక ముత్యాలపేటలోని పెల్లేటి రామిరెడ్డి క్లబ్ ఈనెల 12వ తేదీన ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నట్లు పి.ఆర్ క్లబ్అధ్యక్షుడు కోడూరు మీరారెడ్డి, సీనియర్ సభ్యుడు శ్రీకంటి రామమోహన్రావు అన్నారు. సోమవారం స్థానిక పి.ఆర్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ తమక్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా పట్టణ, పరిసర ప్రజలకు నెల్లూరుకు చెందిన కిమ్స్ (బొల్లినేని) సూపర్ స్పెషాలిటీ వైద్యనిపుణుల పర్యవేక్షణలో ఈ ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. దంత, కంటి, మెదడు, నరాలు తదితర అన్ని రకాల వ్యాధులకు వైద్యనిపుణలచే పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ. పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వేముల శ్రీధర్, నవీన్ జయకుమార్, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

కంటైనర్ లారీని ఢీకొని యువకుని మృతి

విశాలాంధ్ర-తడ : మండల పరిధిలోని అపాచీ రోడ్డులో ఆగివున్న కంటైనర్ లారీని డికొని మోటార్ సైక్లిస్ట్ మృతిచెందిన సంఘటన సోమవారం ఉదయం చోటు చేసుకుంది.తడ ఎస్ ఐ కొండపనాయుడు సమాచారం మేరకు దొరవారిసత్రం మండలం మెలందురు గ్రామానికి చెందిన వేలూరు తులసి రావు గత 8 సంవత్సరాలు గా అపాచీ పరిశ్రమ లో పని చేస్తున్నాడని సూళ్లూరుపటలో నివాసం ఉంటున్నాడని సోమవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో అపాచీ పరిశ్రమ లో స్వంత పని ఉన్నట్లు స్నేహితుని మోటార్ సైకిల్ తీసుకుని అపాచీ పరిశ్రమ కు వచ్చి తిరిగి వస్తూ అపాచీ రోడ్డులో గల వాకర్ కంపెనీ గేటు సమీపం లో రోడ్డు పై ఆగివున్న కంటైనర్ లారీ నీ అతివేగం గా డీ కొట్టడం తో తలకు తీవ్రగాయాలై అక్కడి కక్కడే మృతి చెందాడని మృతుని భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృత దేహాన్ని పంచనామా నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామని ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ పేర్కొన్నారు.

స్మశానానికి దారిని ఏర్పాటు చేయండి

వరి పంట పొలాల్లో మృతదేహాన్ని మోసుకెళ్తున్నారు రావులపాడు గ్రామస్తులు

విశాలాంధ్ర పెళ్లకూరు: మండలంలోని రావులపాడు పంచాయతీ నందు స్మశానానికి దారి లేక ఇబ్బంది పడుతున్నారు. ఆ గ్రామస్తుడైన దుర్గి వెంకటరమణ నాయుడు మృతి చెందారు. స్మశానానికి శవాన్ని నాటు వేసిన పైరలో వెళుతుంటే కాలు తీసి కాలు పెట్టడానికి ఎంతో ఇబ్బందికరంగా ఉందని స్మశానానికి దారి ఉంటే ఈ ఇబ్బంది ఉండదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి ఈ విధంగా శవాన్ని మోసుకెళ్ళడం అంటే చాలా బాధాకరమని గ్రామస్తులు తెలియజేశారు. గ్రామాలలో స్మశానానికి రోడ్లను పూర్తి చేయమని కూటమి ప్రభుత్వం చెబుతున్న పట్టించుకున్న దాఖలాల లేవని గ్రామస్తుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చొరవ తీసుకొని మా గ్రామానికి స్మశాన రోడ్డు వేయాల్సిందిగా కోరుకుంటున్నామని తెలియజేశారు.

గర్భిణీలకు భోజనాలు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చంటి జ్ఞాపకార్థం మనపాటి శ్రీనివాసరావు దాతృత్వంలో గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు నిరుపేద గర్భిణీలకు భోజనాలను ముఖ్య అతిథి డాక్టర్ షరీనా చేతుల మీదుగా అందజేశారు. అనంతరం డాక్టర్ షరీనా మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేద గర్భిణీలకి 11 సంవత్సరాలుగా నిరంతరాయంగా భోజనాలు అందించడం రాష్ట్ర చరిత్రలోనే గూడూరు జే.వి.వి. గూడూరు వారికే సాధ్యమని తెలిపారు. గర్భిణీ లు కూడా డాక్టర్ సలహా మేరకు పౌష్టికాహారం తీసుకొని ఉచిత డెలివరీ అయిన ట్లయితే ప్రభుత్వం వారు గర్భిణీల ఖాతాలో ఐదు వేల రూపాయలు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. జేవివి వారికి మా సహకారం తప్పనిసరిగా అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక అధ్యక్షుడు వేగూరు రాజేంద్ర ప్రసాద్, నాగరాజు, చెంచునారాయణ, ప్రభాకర్, ఆనంద్, సుబ్బా రావు, మస్తాన్, జగదీష్, పవన్, సాయి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా రఘునాథ్

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రఘునాథ్ ఎన్నికయ్యారు.సోమవారం స్థానిక బిబిఎస్ కాన్ఫరెన్స్ హాల్లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బాలగురవంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులుగా శేఖర్,జాయింట్ సెక్రటరీగా సురేష్,జనరల్ సెక్రటరీగా చిన్నదొరై, ట్రెజరర్గా గురవయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా వినోద్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులుగా సముద్రయ్య,మండల యూత్ అధ్యక్షులుగా తమిళఅర్సన్,బీసీ సెల్ మండల అధ్యక్షులుగా వెంకటేష్,మైనార్టీ మండల అధ్యక్షులుగా మస్తాన్ భాయ్,మహిళా మండల అధ్యక్షురాలుగా సుమలత,పట్టణ అధ్యక్షులుగా అంబేద్కర్ తదితరులు ఎన్నికయ్యారు.నూతన ఎన్నికైన కార్యవర్గాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల గురవంబాబు అభినందించారు. వీరందరికీ శాలువ కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా బాలగురవం బాబు మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నూతన కార్యవర్గం పనిచేయాలన్నారు. క్షేత్రస్థాయి నుంచి వాటిని పటిష్టం చేయాలన్నారు

వికృతమాల ప్రభుత్వ ఇండ్ల వద్ద

కనీస సౌకర్యాల ఏర్పాటు చేయాలి

- వికృత మాల ప్రభుత్వ గృహాల అభివృద్ధి కమిటీ డిమాండ్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి నియోజకవర్గం, ఏర్పేడు మండలం, వికృతమాల పంచాయతీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన 1800 గృహాల సముదాయం వద్ద కనీస సౌకర్యాలు లేవు. దీంతో 6 సంవత్సరాలుగా అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మురుగు కాలువలు పాడైపోయాయి. వీధిలైట్లు లేవు. నీటి ట్యాంకులు ఏర్పాటు చేసినా అవి పగిలిపోయాయి నీళ్లు అందడం లేదు. మురుగు కాలువలు నిడిపోవడంతో ఇళ్ల చుట్టూ మురుగునీటితో కుంటలుగా మారుతున్నాయి. వీధిలైట్లు లేకపోవడంతో రాత్రివేళ బయట తిరగడానికీ భయంగా వుంది. రోడ్లుతో పాటు ఇళ్ల చుట్టుపక్కలా ముళ్లపొదలు పెరిగిపోయి అడవిని తలపిస్తున్నాయి. రోడ్లలో నడవటానికీ ఇబ్బందిగా వుంది. ఆరేళ్ల క్రితం ఏర్పాటు చేసిన సింథటిక్ ట్యాంకులు పగిలిపోయాయి. చాలా ఇళ్లకు నీరు అందడం లేదు. పార్కు, సామాజిక భవనం, స్కూల్ భవనం అన్నీ ముళ్లపొదల్లో చిక్కుకుని నిరుపయోగంగా మారి, శిథిలావస్థలకు చేరుకుంటున్నాయి.సమస్యల పరిష్కారం కోసం వికృతమాల పంచాయతీ అధికారులను సంప్రదిస్తే ఈ గృహాలతో తమకు సంబంధం లేదంటున్నారు. తిరుపతి కార్పొరేషన్ అధికారులకు విన్నవిస్తే...పంచాయతీ అధికారులను అడగమని చెబుతున్నారు. వాస్తవంగా ఈ గృహాలు నిర్మించిన స్థలాలు వికృతమాల పంచాయతీ పరిధిలోకి వస్తాయి. అయితే సంబంధిత అధికారులు బాధ్యత తమది కాదంటూ తప్పించుకుంటున్నారు.ఈ విషయంలో జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని, వికృతమాల ప్రభుత్వ గృహాల సముదాయం వద్ద సమస్యలు పరిష్కరించాలని వికృతమాల ప్రభుత్వ గృహాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కి వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ, నియోజకవర్గ కార్యదర్శి వై.వై.యస్, మణి అభివృద్ధి కమిటీ ప్రెసిడెంట్ సిహెచ్ శివయ్య, ఉపాధ్యక్షులు గోవర్ధన్, సహాయ కార్యదర్శి ఆర్ సత్యనారాయణ, కోశాధికారి రాజగోపాల్ రెడ్డి, కమిటీ కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, పుష్ప రాజ్‌లు పాల్గొన్నారు.

గూడూరు ఐటిఐ కళాశాలలో జాబ్ మేళా

విశాలాంధ్ర-గూడూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాల నందు ఈనెల 12 వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా నైపుణ్యభివృది సంస్థ అధికారి లోక నాదం మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో ఐదవ తరగతి, పదవ తరగతి ఇంటర్మీడియట్, డిగ్రీ, ఐటిఐ, డిప్లొమా, ఇంజనీరింగ్ లో ఉత్తీర్ణత సాధించిన యువతీ యువకులు అర్హులని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో నాయుడుపేట లోని గ్రీన్ టెక్, అమర్ రాజా గ్రూప్, కొల్మన్ సర్వీసెస్, భార్గవి ఆటో మొబైల్స్ కంపెనీలలో ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. మరిన్ని వివరములు కొరకు తెలుపబడిన http://naipunyam .ap.gov .in. .రిజిస్ట్రేషన్ లింకులో తప్పనిసరిగా నమోదు చేసుకోవలన్నారు.

శాస్త్ర వేత్తలను స్ఫూర్తిగా తీసుకోవాలి

విశాలాంధ్ర–గూడూరు: పట్టు వదలకుండా ప్రయోగాలు చేస్తూ ఉంటే తప్పకుండా విజయం సాధించవచ్చని మనకు ప్రపంచ వ్యాప్తంగా అనేకమంది శాస్త్రవేత్తలు నిరూపించారని వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటి విద్యార్థిని విద్యార్థులు ప్రయోగాల పట్ల ఆసక్తి పెంపొం దించుకోవాలని విక్రమ సింహపురి యూనివర్సిటీ కౌన్సిల్ సభ్యురాలు డాక్టర్ కిరణ్మయి విద్యార్థినిలకు సూచించారు. గూడూరు పట్టణంలోని దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాలలో జూనియర్ కళాశాల సాయి ఇంటర్ కాలేజీ గేట్ సైన్స్ ఎగ్జిబిట్ కాంపిటేషన్ నిర్వహించారు. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థినిలు వారి ప్రదర్శనలను ప్రదర్శించి పరిశీలకులకు తోటి విద్యార్థినిలకు వారి ప్రదర్శనలను వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విక్రమ సింహపురి యూనివర్సిటీ కౌన్సిల్ సభ్యురాలు డాక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ ఇలాంటి అవకాశాలను విద్యార్థినిలు అందిపుచ్చుకొని వారిలోని టాలెంట్ను ప్రదర్శించేందుకు వేదికగా చేసుకోవాలని సూచించారు. అనంతరం ఐదు ఎపి గర్ల్స్ బెటాలియన్ కల్నల్ అనుచ్ వాద్వా మాట్లాడుతూ ఎన్‌సిసి దేశంలో గర్వించదగ్గ విభాగంగా గుర్తింపు సాధించిందని ఎన్సిసి ద్వారా దేశ విదేశాల్లో అనేక కార్యక్రమాలు నిర్వహించబడు తున్నాయని తెలిపారు. విద్యార్థినిలు ఎన్.సి.సి లో చేరి దేశానికి సేవ చేసే అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ట్రెజరర్ యలవర్తి విద్యాసాగర్ రావు, ప్రిన్సిపాల్ హనుమంతరావు హెచ్చోడీలు అధ్యాపకులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం

విశాలాంధ్ర -పిచ్చాటూరు : సత్యవేడు నియోజకవర్గం, పిచ్చాటూరు మండలం, ఇందిరా నగర్ రాజా చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ అవినీతి నిర్మూలనపై అవగాహన కల్పించడం జరిగింది. ట్రస్ట్ ప్రెసిడెంట్ ఆర్. మనోహర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి వందనములు తెలియజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రెసిడెంట్ ఆర్.మనోహర్ మాట్లాడుతూ ప్రజలు, పౌరులు చట్టాలను వినియోగించుకుంటేనే అవినీతిని నిర్మూలించగలుగుతామన్నారు. సమాజంలో అవినీతి కేన్సర్‌లా పెరిగిపోయిందని, దాని నిర్మూలనలో యువత చురుకైన పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. ఆంధ్ర రాష్ట్రాల్లో అవినీతి రహిత సమాజం కోసం సమాచార హక్కు చట్టాన్ని ఆయుధంగా చేసుకొని అవినీతిపై పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలోఆర్ మోసెస్ మురళి,ఆర్ అమూల్ రాజ్, బి. సుధాకర్, ఆర్. రజిని,సి.సూర్య, వై. దేవరాజ్, కే. సీమన్, చార్లెస్, అరుల్ ప్రకాష్, శేఖర్, జై విక్రమ్, ఆర్. రుకేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన జడ్పిటిసి సోదరుడు

విశాలాంధ్ర- బుచ్చినాయుడు కండ్రిగ : మండలంలోని కనమనంబేడు గ్రామంలో ఇటీవల మాజీ సర్పంచ్ సిహెచ్ విజయభాస్కర్ మృతి చెందాడు, ఆయన కుటుంబాన్ని సోమవారం జడ్పిటిసి ఆరణి ప్రతిమ రెడ్డి తమ్ముడు నీర్పాకోట సర్పంచ్ మండల నాయకుడు ఆరణి విద్యానాథ్ రెడ్డి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సర్పంచ్ గా గ్రామానికి సేవలు అందించారు. ఆయన యువ్వనస్తుడైనప్పటికీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా సేవలందించారు. పార్టీ గెలుపుకు గ్రామ అభివృద్ధికి మండల స్థాయి నాయకులకు ఆయన అండదండలు పార్టీ బలోపేతానికి దోహదపడ్డాయి అన్నారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఆయన మృతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు.

మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బందికి పెండింగ్ జీతాలు ఇవ్వాలి

ఏఐటీయుసి గౌరవ అధ్యక్షులు డి మహేష్ డిమాండ్

విశాలాంధ్ర–పుత్తూరు : రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పుత్తూరు మున్సిపల్ కార్యాలయం ముందు విజయ్ కుమార్ అధ్యక్షతన మున్సిపల్ కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలు ఇవ్వాలని నిరసన తెలిపారులి ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలు ఇవ్వాలని గత ప్రభుత్వంలో ఇంజనీరింగ్ సెక్షన్ వాళ్లకి దశలవారీగా జీతాలు పెంచుతామని హామీ ఇచ్చారు. ఆయనా ఇంతవరకు పెంచలేదు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కార్మికులకు జీతాలు పెంచి ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు విజయకుమార్, శివ, కోమల, గిరి, ముని కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంజి మాధవయ్య

విశాలాంధ్ర – పుత్తూరు : రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని ప్రజలు తమ భూ సంబంధిత సమస్యలు పరిష్కరించుకోవాలని పుత్తూరు మాజీ ఎంపీపీ, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంజి మాధవయ్య అన్నారు. సోమవారం మండలంలోని గోపాలకృష్ణ పురం పంచాయతీలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. గతంలో భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రజలు తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగే వారిని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ప్రజల వద్దకు పాలనలో భాగంగా ప్రస్తుతం ఆయా పంచాయితీల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తోందని, తహసిల్దార్ తో పాటు ఆయా ప్రాంత వీఆర్ఓ, సర్వేయర్లు తదితర సిబ్బంది అందరూ ఉదయం నుంచి సాయంత్రం వరకు సదస్సులో ప్రజలకు అందుబాటులో ఉంటారని ప్రజలు ఈ సదస్సులకు హాజరై తమ సమస్యలను చక్కగా పరిష్కరించుకోవచ్చు అని సూచించారు. చిన్న చిన్న సమస్యలను అప్పటికప్పుడే సదస్సులో పరిష్కరిస్తానన్నారు.భూ రికార్డుల్లో మార్పులు తదితర అంశాలకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన సమయం లోగా వాటిని కూడా పరిష్కరిస్తారని తెలిపారు.రెవిన్యూ సదస్సుల్లో ప్రజలు తెలిపిన సమస్యల మేరకు భవిష్యత్తులో ప్రభుత్వం ఆయా సమస్యలు పరిష్కారానికి విధానపరమైనటువంటి మార్పులను కూడా తీసుకువస్తుందని, సదస్సుల.ముఖ్య ఉద్దేశం అదేనని తెలిపారు. సమావేశంలో తాసిల్దార్ డీసీ వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎ.బాలాజీ, కోట గజపతి తదితరులు పాల్గొన్నారు.

యంబియులో ఇన్స్ట్రక్షనల్ డిజైన్ మరియు

డెలివరీ సిస్టమ్‌పై అవగాహన

విశాలాంధ్ర – చంద్రగిరి: యంబియులో ఇన్స్ట్రక్షనల్ డిజైన్ మరియు డెలివరీ సిస్టంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ అంశంపై ఫేకల్టీ డెవలప్మెంట్ పోగ్రామ్ ఉదయం 10.00 గం. లకు ప్రారంభమైనది. ఈ కార్యక్రమం ఐదు రోజులు 09.12.2024 వ తేది నుండి 13.12.2024 వ తేది వరకు నిర్వహించబడుతుంది. విద్యార్థులలో సృజనాత్మక శక్తిని, నైపుణ్యతను, ఆసక్తిని పెంపొందించడానికి అధ్యాపకులు ఎలాంటి బోధనా పద్ధతులు పాటించాలో అధ్యాపకులకు తెలియజేయడమే దీని యొక్క ముఖ్య ఉద్దేశం. విద్యార్థులను ఏవిధంగా ఆకట్టుకోవాలో అధ్యాపకుడు ఏ విధంగా విద్యార్థి చేత ఆకర్షింపబడాలో వారం రోజుల పాటు జరిగే నిష్ణాతులైన ఆచార్యులచే సందేశం ఇవ్వబడుతుంది. చెన్నైలోని నేషనల్ ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్ ట్రెనింగ్ మరియు పరిశోధన (ఎన్ఐటిటిటి ఆర్) అనే కేంద్రప్రభుత్వ అనుబంధ సంస్థ వారి సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ ప్రారంభ కార్యక్రమానికి యంబియు ప్రొ. వోస్ట్ ఆచార్య నాగరాజ రామరావ్, వైస్ ఛాన్సలర్ ఆచార్య కరుణాకరన్, రిజిస్ట్రార్ డా. కె.సారథి, రీసోర్స్ పర్సన్ గా చెన్నై నుండి విచ్చేసిన (ఎన్ఐటిటిటిఅండ్ఆర్) ప్రొ. డి.గిరిధరన్, ఇంజనీరింగ్ కాలేజ్ డీన్ డా.సతీష్ అధ్యాపకులు పాల్గొన్నారు.(ఎన్ఐటిటిటి–ఆర్) నుంచి ప్రొ. వి.శివకుమార్, ప్రొ.జి. శెల్వకుమార్ కూడా ఫేకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ లో (ఎఫ్డిపి) పాల్గొని అధ్యాపకులకు బోధనలో మెలకువలను, నైపుణ్యతను అందిస్తారని రిజిస్ట్రార్ సారధి తెలియజేశారు.

మామిడి పంట బీమాను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర– తిరుపతి రూరల్: మండల ఉద్యాన అధికారి సునీల్ మాట్లాడుతూ మామిడి పంటకు భీమా చేసు కోవాలని కోరారు . డిసెంబర్ 15 వరకు గడువు ఉందని తెలిపారు . రైతులు 1750 /- ఎకరాకు చెల్లించి భీమా పొందవచ్చు . ఒకవేళ వాతవరణ వైపరీత్యాల వల్ల నష్టం వాటిల్లితే 35000 /- భీమా వస్తుందని తెలిపారు . అగ్రికల్చర్ ఇన్సూరెన్సు ఇండియా కంపెనీ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పంటల భీమా పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు.ఇతర వివరాలకు పంచాయితీలోని రైతుసేవ కేంద్రాలను సంప్రదించవలసిందిగా కోరారు.

రెవెన్యూ సదస్సులో

తాసిల్దార్ని కోరిన పాగాలి గ్రామస్తులు

విశాలాంధ్ర -ఏర్పేడు : పంగురు శ్రీకాళహస్తి కి వెళ్లే రహదారిలో నుండి పాగాలి గ్రామానికి వచ్చే రోడ్డును బాగు చేసి మా గ్రామానికి న్యాయం చేయాలని ఏర్పేడు తాసిల్దార్ భార్గవిని పాగాలి గ్రామస్తులు కోరారు.. మండలంలోని పాగాలి వంగూరు పంచాయతీలలో సోమవారం రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ రెవెన్యూ సదస్సులో పాల్గొన్న తాసిల్దార్ భార్గవిని పాగాలి గ్రామస్తులు కలిసి రోడ్డున బాగు చేయాలని కోరారు. అదేవిధంగా 52 మంది రైతులు వివిధ సమస్యల మీద వినతలను అందించారు. అలాగే పొంగూరు పంచాయతీ నుండి 25 మంది రైతులు సమస్యల మీద అర్జీలను అధికారులకు సమర్పించారు. రెవెన్యూ సదస్సులో ఇచ్చిన వినతలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని తాసిల్దార్ భార్గవి రైతులకు హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో డిపి రోజా రమణి సర్వేర్ ప్రసాద్ విఆర్వో సుబ్రహ్మణ్యంఅధికారులు పాల్గొన్నారు.

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర – తిరుపతి : సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను సోమవారం తిరుపతిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో పాత మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద సోనియా గాంధీ చిత్రపటం ఉంచి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ సోనియా గాంధీ తన భర్త,భారత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ హత్య జరిగిన ఏడేళ్ల తర్వాత 1998లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించారని అన్నారు. ఆమె నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఎంతో పురోగతి సాధించిందని అన్నారు. రాష్ట్ర ఎస్సీ విభాగం పరిశీలకులు మార్టిన్ లూథర్, పిసిసి ఉపాధ్యక్షులు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డిలు మాట్లా డుతూ రాజీవ్ గాంధీ సతీమణిగా ఆమె ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరిం చాలని చెప్పారు. నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాంగాటి గోపాల్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు మాట్లాడుతూ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఈ దేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగాల్లో పురోగమించేలా కీలక నిర్ణయాలు తీసుకున్నారని ఆయన సతీమణిగా సోనియా గాంధీ సైతం ఈ దేశ ప్రగతికి, ప్రజల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తున్నారని వివరించారు. ఆమె నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పురోగామి స్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షుడు చిత్తూరు శివశంకర్, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సుప్రజ, పిసిసి బీసీ సెల్ కార్యదర్శి గోపి గౌడ్, ఎస్సీ విభాగం రాష్ట్ర కన్వీనర్ బోయన నరేంద్రబాబు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జ్యోతీశ్వర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర ప్రధాన కార్యదర్శి తలారి గోపి, ఉమ్మడి చిత్తూరు జిల్లా బీసీ సెల్ మాజీ అధ్యక్షుడు రామచంద్రయ్య, నాయకులు వై సుబ్రహ్మణ్యం, చిన్నయ్య, మణి, పవన్, యుగంధర్, పద్మనాభం, వెంకటరామయ్య, రాజు, పవన్, మస్తాన్, భార్గవ్, హరి తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇళ్ల స్థలాల సమస్యలు పరిష్కరించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండ్

విశాలాంధ్ర-తిరుపతి: ఇల్లు లేని నిరుపేదల అందరికీ ఇళ్ల స్థలాల పెన్షన్ సమస్యను తక్షణమే పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం 11 గంటలకు తిరుపతి అర్బన్ రెండవ డివిజన్ ఆటోనగర్ నందు ఇళ్లు లేని పేదలు నుంచి అర్జీలు చేత పట్టుకొని ఆటోనగర్ స్థూపం వద్ద నుండి ర్యాలీగా రెండో డివిజన్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ ప్రభుత్వాలు పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పడం పట్టాలు ఇవ్వడం స్థలాలు చూపించకుండా మోసం చేయడం నిత్య కృత్యంగా మారిపోతున్నాయని ఏ ప్రభుత్వం వచ్చినా పేదల మోసపోతూనే ఉన్నారే తప్ప పేదలకు సరైన న్యాయం జరగడం లేదని పేదలకు నిజమైన న్యాయం కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా పోరాట ఫలితంగానే జరుగుతున్నది తప్ప ప్రభుత్వాలు దగ్గర ఎలాంటి ఫలితాలు కనిపించడం లేదని తీవ్రంగా విమర్శించారు. అందుకోసమే అర్జీదారులందరినీ దశల వారి పోరాటాలకు శ్రీకారం చుడుతున్నామని అందులో భాగంగానే సోమవారం రెండవ డివిజన్ సచివాలయాల వద్ద ధర్నా నిర్వహించి అర్జీలు సమర్పించడం జరిగిందని అనంతరం ఎమ్మార్వో కార్యాలయాలు ఆ తదుపరి వేలాది మందితో కలెక్టర్ కార్యాలయాల వద్ద సామూహిక అర్జీల సమర్పణ కార్యక్రమం నిర్వహించబో తున్నామని ఆయన హెచ్చరించారు. ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రతి సభలోను అధికారం వచ్చినటువంటి వెంటనే పట్టణ ప్రాంతాల్లో ఉన్నటువంటి వారికి రెండు సెంట్లు భూమి రూరల్ ప్రాంతాల్లో ఉన్నటువంటి వారికి మూడు సెంట్లు భూమి ఇస్తామని అలాగే 1,80,000 నుండి 4 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఇస్తామని హామీ ఇచ్చారని హామీలు నిలబెట్టుకోవాలని సిపిఐ పోరాటం చేస్తూ ఉండదని గుర్తు చేశారు. అలాగే ఇంకా పెన్షన్ దారులు చెప్పులు అరిగిపోయే విధంగా ఆఫీసుల చుట్టూ తిరుగుతూ ఉన్నారని తక్షణమే వితంతువులకు పెన్షన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సచివాలయంలో ఉన్నటువంటి కార్యదర్శికి వినతిపత్రం ఇచ్చి ఒక నెల లోపల వీటి సర్వే రిపోర్టులు కూడా ప్రభుత్వానికి అందజేసి పేదలకు ఇంటి స్థలాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సచివాలయ సెక్రటరీకి సిపిఐ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి జె.విశ్వనాథ్ సిపిఐ శాఖ కార్యదర్శి ఎం.శివ, నగర కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, నాగరాజు, సహాయ కార్యదర్శి బి.నాగభూషణం, మహిళా సమాఖ్య నాయకులు ప్రమీల, భాష, పెద్ద ఎత్తున అర్జీదారులు పాల్గొనడం జరిగింది.

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించండి

పి.జి.ఆర్.ఎస్.కు 34 వినతులు - కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర-తిరుపతి: ప్రజల నుండి వచ్చిన ప్రతి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజల నుంచి 34 వినతులు వచ్చాయని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుమారు 34 మంది వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతులు అందించారు. తమ వార్డులో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ కమిషనర్ కు వినతి పత్రం అందించారు. అలాగే గొల్లవానిగుంట, శ్రీనివాస పురం లో డ్రైనేజీ కాలువలు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, టౌన్ బ్యాంక్ సమీపంలో రాత్రుల్లో టిఫిన్ బండ్లు ఉండడంతో తాగుబోతుల సమస్య ఎక్కువగా ఉంది పరిష్కరించాలని, టి.డి.ఆర్. బాండ్లు ఇప్పించాలని, ఇండ్ల కోసం నగదు కట్టామని, ఇండ్లు ఇవ్వలేదని డబ్బులు తిరిగి ఇవ్వాలని, పక్కింటివారి చెట్టు మాఇంటిపై పడేలా ఉంది కత్తిరించాలనీ, శెట్టిపల్లిలో రోడ్లు, విద్యుత్ దీపాలు, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని, శివజ్యోతి నగర్ లోని అంధుల శరణాలయం వద్ద సమస్యలు పరిష్కరించాలని, గోవింద నగర్ వద్ద డ్రైనేజీ కాలువ నిర్మాణం కొరకు రోడ్డు తవ్వి వదిలేశారని, బ్యాంక్ కాలని ప్రజల సౌకర్యార్థం పార్కుల్లో మరమ్మతులు చేయించాలని, కారుణ్య నియామకాల్లో ఉద్యోగం ఇప్పించాలని కమిషనర్ ను ప్రజలు కోరారు. ఆయా విభాగాల అధికారులు వెంటనే సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, రవి, సెక్రటరీ రాధిక, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, మేనేజర్ హసీమ్, డి.ఈ.లు, ఏ.సి.పి.లు, సూపరింటెండెంట్లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

రైతు సదస్సులో సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని ఆలత్తూరు గ్రామంలో సోమవారం జరిగిన రెవెన్యూ సదస్సులో సిపిఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య రైతు సమస్యలు పరిష్కరిం చాలని వినతిపత్రం అందించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ప్రాంతంలో ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటుకు భూమిని సేకరించి రైతులకు నగదు పంపిణీ చేశారు. మరి కొంతమంది రైతులు భూమిని సేకరించి పరిశ్రమల రికార్డులలో నమోదు చేసుకున్నప్పటికీ వారికి అందవలసిన ఆర్థిక వనరులు అందకపో వడంతో ఆందోళన చెందుతున్నారు. అందించవలసిన భూపరి హారాన్ని అంతే విధంగా రైతులు భూములు ఆన్లైన్లో నమోదు చేసి పరిహారం అందించాలని కోరారు.

సివిల్ కేసులను కోర్టు ద్వారా పరిష్కరించుకోండి

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు

విశాలాంధ్ర-తిరుపతి: ఎస్పీ కార్యాలయానికి రాలేని ప్రజలు దగ్గర్లోని పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేయవచ్చునని జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు అన్నారు. సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు జిల్లా పోలీస్ కార్యాలయానికి ప్రజల నుండి 68 ఫిర్యాదులు అందాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ఎస్పీ కార్యాలయానికి వచ్చిన వారి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని, ఈ ఫిర్యాదుల పట్ల అలసత్వం వహించకూడదని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఫిర్యాదులు సివిల్ కేసులకు సంబంధపడినవి అయితే వాటిని కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని బాధితులకు అర్థమయ్యే విధంగా చెప్పి సూచనలు చేయాలని అధికారులకు సూచనలు చేశారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార. వేదిక కార్యక్రమం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఫిర్యాదుదారులు ఎస్పీ కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు ఇచ్చారు అందరితో జిల్లా ఎస్పీ మాట్లాడి సానుకూలంగా స్పందించి పరిష్కరించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యల పై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు వారికి సంబంధం పడిన పోలీస్ స్టేషన్/ సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని ఆ ఫిర్యాదులను కూడా ప్రజా సమస్య పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణిస్తామని జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు జిల్లా ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రావిమనోహర ఆచారి శాంతి భద్రతల వారు పాల్గొన్నారు.

సమ్మెలో అధ్యాపకులు.. ఆందోళనలో విద్యార్థులు..!

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట మండలం విమానాశ్రయం సమీపం లోని గిరిజన గురుకుల పాఠశాలలో గత 20 రోజులుగా అధ్యాపకులు లేక విద్యార్థుల భవిష్యత్తు ఆందోళనకరంగా మారింది. పదవ తరగతి పరీక్షలకు రెండు నెలల వ్యవధి మాత్రమే ఉండటంతో విద్యార్థులు పరీక్షలు ఎలా రాయాలో అర్థం కావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ గురుకుల పాఠశాలలో పని చేస్తున్నటువంటి ఔట్సోర్సింగ్ అధ్యాపకులకు జీతాలు పెంచా లని గత 20 రోజులుగా సమ్మెలో ఉన్నారు. దీని కారణంగా విద్యార్థులకు తరగతులు సక్రమంగా జరగటం లేదు. ముఖ్యంగా పదవ తరగతి చదివే విద్యార్థులకు అధ్యాపకులు లేక వారు ఎలా పరీక్షలు రాయాలో అర్థం కావడం లేదని పదో తరగతి విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. తొందరలోనే సమస్య పరిష్కారం అవుతుంది... ఈ విషయంపై ప్రధానోపాధ్యాయుడిని వివరణ కోరగా ప్రధానోపాధ్యాయులు హరిబాబు మాట్లాడుతూ గత 20 రోజులుగా ఔట్సోర్సింగ్ అధ్యాపకులు సమ్మెలో పాల్గొని నిరసన తెలుపుతున్నారు. ఒకరు ఇద్దరు అధ్యాపకులు తిరిగి వచ్చి బోధిస్తున్నారు. మిగతా అధ్యాపకులు సమ్మెలో పాల్గొని మా డిమాండ్లు తీర్చే వరకు సమ్మె కొనసాగిస్తామని అంటున్నారన్నారు. పైఅధికారులకు అన్ని విషయాలు వివరించామని, సమ్మెలో పాల్గొన్న వారికి షోకాజ్ నోటీసులు కూడా ఇచ్చారని తెలిపారు. తొందర్లోనే సమస్య పరిష్కారం అవుతుందని పేర్కొన్నారు.

శ్రవణం విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం



విశాలాంధ్ర-తిరుపతి: టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రవణం విద్యార్థులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా టిటిడి ఛైర్మన్ సోమవారం సాయంత్రం శ్రవణం కేంద్రాన్ని, చిన్నారుల శిక్షణ తరగతులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా టిటిడి ఛైర్మన్ మాట్లాడుతూ, శ్రవణం కేంద్రంలోని విద్యార్థుల సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారని, చిన్నారులకు ప్రధాన సౌకర్యాలను త్వరలో కల్పిస్తామన్నారు. చిన్నారుల ఉంటున్న భవనం అక్కడక్కడా వర్షా కాలంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు టిటిడి బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి తమ దృష్టికి తీసుకువచ్చారని, త్వరలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. చిన్నారులకు వినికిడి యంత్రాలు సరఫరా చేయాలని, మరింతగా పౌష్టికాహారం అందించాలనివారి తల్లులు కోరారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ జి.భానుప్రకాష్ రెడ్డి, టిటిడి జేఈవో గౌతమి, శ్రవణం ఇంఛార్జి డా. పి.కిషోర్ కుమార్, టిటిడి ఎస్ ఈ జగదీశ్వర్ రెడ్డి, ఏవీఎస్వో మోహన్ రెడ్డి, శ్రవణం ప్రెసిడెంట్ ఎన్. కనకదుర్గ, సెక్రటరీ పుష్పలత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.